వసంత కుసుమాకరము

మధుమేహము, రాజకుగుళ్లు, శీర్ణకుష్ఠవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనత, అతిమూత్రము, నెల్లకుసుమవ్యాధులకు, చాలగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యవైద్యులయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.

1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

Reg No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

316240

Founder ; K NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 25-1-1945 No, 244

మదాని బిస్కత్తులు

మదానివారి పేరొందిన ప్రాడక్టులు, బిస్కెట్ క్రీం రకాలు, ఆరోరూట్, ఓట్రా, కారపునమలు, స్లాకోస్, మిల్కో, ఇతర వగయిరా.

మదాని బిస్కట్ల ప్రచారోద్యమము, చిండు ఎత్తుయడము గావించిన

మదాని బిస్కత్తు ఫ్యాక్టరీ కల్యాణ్, మదరాస్.

'క్యూమింగ్‌టాంగ్ ఒడంబడికను కమ్యూనిస్టులు పాలించలేదు'

చిండ్విన్‌పై 14 వ సైన్యం నిర్మించిన వంతెన ఏ యుద్ధరంగంలోనూ ఇంతటి నిడివిగల 'తేలే' వంతెన నిర్మింపబడలేదు.

మాండలే యుద్ధానికి జపాన్ సన్నాహాలు

మ్యేబాన్‌లో మిత్రసేనల పురోగమనం

దొంగరూపాయిల తయారు

పఠాన్ సాయిబు అరెస్టు

మదనపల్లి, జనవరి 23: దొంగ రూపాయి నాణాలను తయారుచేస్తూ వున్నాడని తెలిసి నిన్నటిదినం బెంగుళూరు బస్సుస్టాండు సమీపంలో లేనీన అమ్మేద్ద ఖాన్ మహమ్మద్‌ఖాన్ (30) అనే సాహెబు యింటిని పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు యం. ఓబుల్‌రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టరు కె. రంగరావు, తహసీల్‌దార్ జగన్నాథాచారిగార్లు సోదాచేయగ దొంగ నాణాలున్ను, వాటిని తయారుచేసే సామగ్రియావత్తూ దొరికింది. ముద్దాయి కడప జిల్లా బద్వేలుగ్రామంవాడని తెలిసింది.

స్వాతంత్ర్య దినోత్సవం

పెషావరు, జనవరి 23: జనవరి 26 వ తేదీన స్వాతంత్ర్యదినోత్సవమును రాష్ట్రమంతట జరుపుటకు సరిహద్దు రాష్ట్రకాంగ్రెసుకమిటీవారు నిశ్చయించిరి.

మహాత్ముని నిర్మాణకార్యక్రమమును సమర్థంగా కొనసాగింపప్రణాళికలు తయారు చేయుటకై కోహాటు కాంగ్రెసుప్రముఖులు త్వరలో కోహాటులో సమావేశము కానున్నారు. (అ. ప్రె)

మధురలో 144 సెక్షను

మధుర, జనవరి 23: స్వాతంత్ర్యదినోత్సవముల సందర్భమున సభలు, ఊరేగింపులు జరుపరాదని పోలీసు డెప్టిసూపరింటెండెంటు ఉత్తరువు గావించి యున్నాడు. (అ. ప్రె.)

జలంధర్ జిల్లాలో 144 సెక్షను

జలంధరు, జనవరి 23: జలంధరుజిల్లాలో జనవరి 25 తేదీనుండి 27 తేదీవరకు సభలు జరుపరాదనియు, 5 గురుకంటె యెక్కువమంది ఊరేగింపులు చేయరాదనియు తెలుపుచు జలంధరు జిల్లా మేజస్ట్రేటు 144 సెక్షనుక్రిద ఉత్తరువు జారీచేసియున్నాడు. వివాహ, అంత్యక్రియలసందర్భమున జరుగు ఊరేగింపులకును, అధికారులనుండి ముందుగా అనుమతిపొందబడిన ఊరేగింపులకును ఈ ఉత్తరువు వర్తింపదు. (అ. ప్రె.)

భీమవరంలో నిషేధము

భీమవరం, జనవరి 23: జనవరి 26 వ తేదీన ఏ విధమైన ఊరేగింపులు వగైరాలు జరుపుట నిషేధించుచూ జిల్లా కలెక్టరుగారు టాప్-టాప్ ద్వారా వెల్లడి చేశారు. ఈ ఆజ్ఞను ఒక వారంవరకు అమలులో నుంటుందని ప్రకటించారు.

చిత్తూరులో నిషేధము

చిత్తూరు, జనవరి 24: చిత్తూరుజిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవముల సందర్భమున బహిరంగసభలు, ఊరేగింపులు, ఇతర కార్యక్రమము జరుపరాదని జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు గావించెను. (అ. ప్రె.)

అ. అ. సై. కార్యాలయం, జనవరి 24: 14 వ సైన్యం గాంగా లోయలోని తిలిక్ పై ఆక్రమించుకుంది. మోనివాకు దక్షిణంగా మిత్రసైన్య పురోగమనం సాగుతున్నది. మ్యిత్కా వశమైంది. ఇది మాండలేకు పడమటను 32 మైళ్ల దూరాన ఐరావతినది ఉత్తరగట్టుమీద ఉంది.

క్యుబాన్ ద్వీపకల్పానికి ఈశాన్యాన మిత్రసేనలు కొత్తప్రదేశంలోదిగి, బ్రిడ్జిహెడ్డును స్థాపించాయి. ఈ ప్రదేశం కంగ్వాకు సైబుతిన ఒకమైలులో ఉంది.

మౌంట్‌బాటన్ సందేశం

క్యాండి, జనవరి 23: క్విబెక్‌లో నాకు అందచేసిన ఉత్తరువులలో మొదటి భాగాన్ని నిర్వర్తించాను. చైనాకు భూమార్గం ఏర్పడింది.' అని ఆగ్నేయ ఆసియా సైన్యాధిపతి లార్డు లూయీ మౌంట్‌బాటను సైనికవర్గాధ్యక్షులకూ, రూజెల్టుకూ, చర్చిలుకూ తెలియచేసినారు.

లీడో మార్గం ఉపయోగంలోకి వచ్చిందని నిన్ననే చెల్లడైంది ఈ మార్గం రెండున్నర సంవత్సరాల క్రితం జపానువారిచే ఛేదింపబడింది ఈ మార్గాన్ని మళ్ళీ ఉపయోగంలోకి తేవడానికి 1943 మార్చిలో పని ప్రారంభమైంది. ఆ నెలలో చైనా బలగాలు టాగప్‌ను పట్టుకున్నాయి డిసెంబరులో యస్‌బగను పట్టుకున్నాయి ఇప్పుడు భారత దేశంలోని చైనా బలగాలూ మొదలైనవి టాగప్ నుంచి 400 మైళ్ళ దూరంలో ఉన్న చైనా సరిహద్దు వరకూ తోసుకుపోయి ఈ మార్గాన్ని ఉపయోగంలోకి తెచ్చాయి

ముష్టామష్టి యుద్ధం

లాషియోను ఉత్తరాన 75 మైళ్ళలో అమెరికనుకాల్వలూకూ జపానుబలగాలకూ ముష్టామష్టి యుద్ధం జరగుతోందని అ. ప్రె. విలేఖరి వ్రాస్తున్నాడు ఆరు రోజులుగా ఈ పోరాటం జరుగుతోంది నాంపక్కా ప్రాంతంలో అమెరికనులు ఒక రహస్యపు బందించడంతో ఈ పోరాటం ప్రారంభమైంది.

మోనివాపతనప్రాధాన్యం

మోనివా పతనంవల్ల మధ్యబర్మాలోని 14 వ సైన్య బలగాలకు కొత్త సరఫరా మార్గం ఏర్పడింది. చిండ్విన్ నదే ఆ మార్గం.

మ్యేబాన్ ద్వీపకల్పంలో పురోగమనం

మ్యేబాన్ ద్వీపకల్పంలో మిత్రసేనలు ఉత్తరముఖంగా పరుగులు పెడుతున్నాయి స్థావరం తర్వాత స్థావరం వశమౌతోంది. జపాన్ వాళ్ళు ఆహారాదికాలనూ, సాధనసామగ్రినీ వదలి పారిపోతున్నారు. మిత్రసేనలు ఇక్కడ దిగిన తర్వాత 'హుల్లో' గుట్టవద్ద తీవ్ర యుద్ధం జరిగింది. జపాన్ వాళ్ళు నిర్బంధమైనా, చావడమో ఏదో ఒకటేనన్న నిశ్చయంతో పోరాడారు. రెండవ దే జరిగిందని ఒక పరిశీలకుడు వ్రాశాడు.

2 వ పేజీ చూడుడు

వివాద విషయాల గురించి చైనా ప్రభుత్వోద్యోగిప్రకటన

రాజీపడవలసిందని అమెరికా అధికారి సలహా

వాషింగటను, జనవరి 23: అమెరికా ప్రభుత్వ విదేశాంగ సహాయకార్యదర్శి యగు జోసెఫ్ గ్రూగారు నేడు యీక్రింది రీతిగా విజ్ఞాపన చేశారు:

చైనాలో చంకింగు నగరమందున్న కూమింగటాంగు పక్ష కేంద్రప్రభుత్వానికిన్నీ చైనాలోని వాయవ్యప్రాంతంలో ఉన్న కమ్యూనిస్టుపక్ష ప్రభుత్వానికిన్నీ పరస్పరసమాధానము, ఆయికమత్యము ఏర్పడవలెనని మేము కోరుచున్నాము. ఉభయులు రాజీపడవలెనని విజ్ఞాపించుచున్నాను. అట్టి ఉభయపక్ష సమాధానమునకు అనుకూలమైన రీతిగా అమెరికాప్రభుత్వం చైనాకు అనేకవిధాలుగా తోడ్పడి సహాయం చేస్తోంది. సైన్యాన్ని సహాయం చేస్తోంది జపానుతో పోరాటమును సాగించుటకు తోడ్పడుతోంది. ఈ యుద్ధ సమయంలో యీ కష్టదినములలో చైనా ప్రజలు నిలువబడగల్గుటకై ప్రజలకు కావలసిన జీవితావసర వస్తుసామగ్రులను కూడా అమెరికా సహాయం చేస్తోంది.

జపానులోని ఏ పార్టీవారైనా సంధి చేసికోవలెనని తహతహలాడి అమెరికా వారికి రాజీపడ్డతులను సూచిస్తున్నారా అని జోసెఫ్ గ్రూగారిని ప్రశ్నింపగా, ఆయన యిలా జవాబు చెప్పారు:

జపానులో ఇప్పుడు సైనికపక్షము వారిదే అధికారప్రాబల్యం అంతా-కనుక జపానులోని మరొక పార్టీ ఏదిన్నీ ఆ సైనిక పక్షమువారిని అధికారంలో నుంచి తొలగింపజాలదు. కనుక జపానులోని ఇంకొక పార్టీ ఏదియైనను అధికారంలో ఉన్న పార్టీవారిని త్రోసివేయజాలి రాజీకి దిగజాలదు. ఏమైనప్పటికీ, జపానుతో రాజీపడి సంధి చేసికొనడం ఎంతమాత్రము కూడదు.

అన్యదేశాలవారి జోక్యంవల్ల వివాదం మరింతఅధ్వాన్నమగును

బొంబాయి, జనవరి 23: కలకత్తాలో ఉంటున్న చైనా ప్రభుత్వ ప్రచారణ శాఖా ప్రతినిధి యగు హెచ్. సి. హో గారు బొంబాయిలోని పత్రికా సంపాదకులతో మాట్లాడుతూ యిలా చెప్పారు:-

చైనాలో చంకింగు నగరమందున్న కేంద్ర ప్రభుత్వంతో వ్రాసికొన్న ఒడంబడికలను ఇతర పార్టీలన్నియు సక్రమంగా నెరవేర్చేవని కాని కమ్యూనిస్టు పార్టీవారు నెరవేర్చలేదు కమ్యూనిస్టు పార్టీవారు తమ ఒడంబడిక మరతులను నెరవేర్చకపోవుటవలనే మిగిలిన చైనా జాతితో కలిసి వారుకూడా ఏకముఖంగా నిలువబడకపోవుట తటస్థిస్తోంది.

చంకింగుప్రభుత్వం అనవసరంగా తగాదాలు పెట్టుకొనేది కాదు కమ్యూనిస్టులు ఉత్తరంగాను తూర్పుగాను తమ సేనలతో విజృంభించి జపాను ఆక్రమించిన ప్రాంతాలలోనికి చొచ్చుకొని పోతూ ఉన్నట్లయితే, చంకింగుప్రభుత్వం చాలా సంతోషించేది. శత్రు ఆక్రమణలో లేకుండా స్వతంత్రంగా ఉన్న చైనా రాజ్యభాగంలోనికి కమ్యూనిస్టులు చొరబడకుండా శత్రు ఆక్రమణలో ఉన్న చైనారాజ్యభాగంలోనికి చొరబడితే, చంకింగు ప్రభుత్వానికి ఎట్టి ఆక్షేపణయున్నూ ఉండదు.

కేంద్రప్రభుత్వంతో కమ్యూనిస్టులు వ్రాసికొన్న ఒడంబడిక ప్రకారంగా, కమ్యూనిస్టులకు మూడు డివిజనుల సేన మాత్రమే ఉండాలి. అనగా 45,000 మంది సైనికులు మాత్రమే ఉండాలి. కాని, వారి వద్ద యిప్పుడు 5 లక్షల సేన ఉంది. రమారమి 10 లక్షలమంది పాక్షిక సైనికులున్నారు. కమ్యూనిస్టుల వశంలో నున్న సేనను కేంద్రప్రభుత్వానికి ట్రాన్సఫరు చేయడానికి వారు ఒప్పుకొనడం లేదు. చైనాలోని యావత్తు సేనయున్నూ ఒక కేంద్రాధిపత్యం క్రింద ఉండడానికి వారు ఒప్పుకొనడం లేదు. వారి సేన వారిఆధీనంలోనే ఉండి యుద్ధం చేయవలెనంటే సాధ్యంకాదు. అమెరికావారిసేన అమెరికాలోను బ్రిటిషువారిసేన బ్రిటను

2 వ పేజీ చూడుడు

జోసెఫ్ గ్రూ

"ఉత్తమ జర్మన్ దళాల ప్రయోగం"

తూర్పురంగంలో

బెర్లిన్, జనవరి 23: ఎప్పుడు ఏ నిర్ణయం అవసరమని తోస్తే ఆ నిర్ణయాన్ని అమలు జరపడానికి సంహూర్తాధికారాలను ఇచ్చి, హిట్లర్, హిమ్లర్ వీరు ఉభయులు తమ అధ్వర్యంక్రింద వున్న ఉద్ధండులలాంటి ప్రత్యేకసైనికులను తూర్పురంగానికి పంపించారని జర్మన్ రేడియో ప్రకటిస్తున్నది.

జర్మనీ భవిష్యత్తు: మిత్రరాజ్యాల వైఖరి

యుద్ధాంతం కనుచూపు మేరలోకి వచ్చిందా?

లండన్, జనవరి 23: రష్యన్ సేనల ఐదుపాయలగా నాజీజర్మనీపై విజృంభిస్తున్నవి. ఈ విజృంభితో యుద్ధాంతం కనుచూపు మేరలోకివచ్చినట్లే తోస్తున్నదని "యునైటెడ్ ప్రెస్" విలేఖరి వ్రాస్తున్నాడు. యుద్ధానంతరం జర్మనీ పట్ల ఏ విధానాన్ని అనుసరించాలనే ప్రశ్న బ్రిటన్ అమెరికా. రష్యాలో తలఎత్తుతున్నది. నాజీ జర్మనీ ఆక్రమణలో మిగత మూడు రాజ్యాలతోపాటు ఫ్రాన్సుకు కూడా భాగా వుండాలా అన్నది మరొక ప్రశ్న నాయకత్రయ సమావేశంలో ఇది చర్చకు రావచ్చు. జనరల్ డీగోల్‌కు కూడా ఆహ్వానం వెళ్లవచ్చు. జర్మనీపై శాశ్వతంగా ఆర్థిక అధికారం మిత్రరాజ్యాలకు వుండాలనే సూచన కూడా వస్తే రావచ్చు. పోలెండు తూర్పుప్రాంతం రష్యాకింది వుచడానికి రూజ్‌వెల్ట్ అంగీకరిస్తాడేమో.

గుడేరియన్ రాకకారణం

లండను, జనవరి 21: జర్మను సేనాధిపతి యగు తూర్పు రంగానికి వెళ్లిపోడానికి కా. జాన్ని ఉపేస్తూ "యార్క్‌షైర్ పోస్టు" మిలిటరీ విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: రష్యను సేనల విజృంభణను అరికట్టడానికి ఎంత సైనికబలం కావాలో అంచనా వేయడమే ఇతడి రాకలోని ఉద్దేశం. ఒకరంగంలో దెబ్బకాచుకోవడం, మరొకరంగంలో దెబ్బతీయడ -ఇదే గుడేరియను ఇవ్వదలచిన సలహాగా కనిపిస్తుంది.

కోనిగ్స్‌బర్గ్ పరిసరాలలో రష్యన్‌సేనల విజృంభణ

బెర్లిన్ దిశగా శరవేగపురోగమనం

మాస్కో, జనవరి 23: దిగువ సైలీషియా రాజధాని బ్రెస్లాప్రాంతంలో సోవియెట్ సేనలు ఓడర్‌నదిని 30 మైళ్ల వెడల్పుగల రంగంలో చేరినవి. రష్యన్‌సేనలు పోజ్నాన్ పట్టణంలోకి చొచ్చుకుపోయినవనీ, వీధులలో ప్రస్తుతం బాహాబాహియుద్ధం జరుగుతున్నదనీ స్వీడిష్ పత్రిక "అఫ్‌టన్ బ్లాడెట్" బెర్లిన్ విలేఖరి వ్రాస్తున్నాడు. పోజ్నాన్‌లో రేడియో పని చేయడంలేదు.

వార్సా - బెర్లిన్ రహదారిపై మార్షల్ ఝుకోవ్ టాంకుదళాల అగ్రభాగాలు బెర్లిను నగరానికి సగం దూరంలోకి చేరినవి.

ప్రష్యాకు 35 మైళ్లలో

జర్మనీ రాజధాని బెర్లిన్‌నగరంపైకి మార్షల్ ఝుకోవ్ సేనలు సర్వబల సంపదతో విజృంభిస్తున్నవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు. పశ్చిమ పోలెండుద్వారా ఝుకోవ్ అగ్రభాగాలు ప్రష్యా సరిహద్దుకు 35 మైళ్ల దూరంలో వున్నవి. పలాయనం సాగిస్తున్న జర్మన్ దళాలను బలపరచేసేయడానికి కొసక్ ఆశ్వికదళాలు పోలిష్ మైదానాలద్వారా శరవేగంతో ముందుకు దూసుకుపోతున్నవి. విజయ కోలాహలం జరుపుకోడానికైనా ఆగకుండా రష్యనులు ముందుకు, ముందుకు విజృంభిస్తున్నారు. తమ సర్వబలసంపదను మాతృదేశ రక్షణకై యుద్ధరంగానికి పంపడం అవసరమని రష్యనులు ఇదివరలో నినాదాలు చేశారు. ఇప్పుడు "బెర్లిను ఆక్రమణకై బలాన్ని ప్రయోగించాలి" అని ఆనినాదాల్ని మార్చారు.

రష్యను టాంకు, మోటారు కాల్బలదళాలు పోటాపోటీమీద బెర్లినులో చేరాలని తాపత్రయపడుతున్నవి

బ్రెస్లాకు తూర్పుగా

బ్రెస్లాకు తూర్పుగా 15 మైళ్లలో వున్న ఒల్స్, నామ్‌స్లావ్ పట్టణాల మధ్య యుద్ధం జరుగుతున్నదని జర్మను ప్రకటన. ఎగువ సైలీషియాలో తమ రక్షణ స్థానాలలోకి రష్యనులు చొచ్చుకు వచ్చినట్లు

(2 వ పేజీ చూడుడు)

ప్రత్యేక వ్యాసాలు

అఖిలభారత జాతీయ విద్యావిధానం తయారు చేయడానికి గాను గాంధిజీ అధ్వర్యంక్రింద సేవాగ్రాంలో ఈమధ్య మహాసభ జరిగింది యావద్భారత భూమి నుంచీ రమారమి రెండువందలమంది ప్రతినిధులు సమావేశమైనారు. ఆహూతులై అక్కడికి వెళ్లిన శ్రీ ఎన్. జి. రంగాగారు తమ అనుభవాలను మాకు ప్రత్యేకవ్యాసాలుగా వ్రాసినారు. మొదటివ్యాసం రేపు పత్రికలో ప్రకటిస్తాము.

సంపాదకుడు.

యుగస్లావియా రాజకీయాల్లో విషమపరిస్థితి ఏర్పడింది

లండను, జనవరి 28: 'డాక్టరు సుబాసిక్ ప్రభుత్వం వెంటనే యుగోస్లావియాకు పోయి, మార్షల్ టిటోతో చేసుకొన్న ఒడంబడికను ఆచరణలో పెట్టి, తనవిభ్యుక్తాన్ని నెరవేర్చవలసిందని లండనులోని యుగోస్లావ్ సంఘాలన్నీ ఏకగ్రీవంగా కోరుతున్నాయి' అని యుగోస్లావ్ ప్రభుత్వ అధికార వార్తాసంస్థ ఒక ప్రకటన చేసింది.

పీటర్ రాజు, సుబాసిక్ ప్రభుత్వాన్ని బర్తరఫ్‌చేయడం అక్రమమూ, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమూ అనీ, సామాన్య కోర్టుబంధ్రోతులను బర్తరఫ్ చేసినట్లు మంత్రులను కూడా చేయవచ్చునని పీటర్ రాజు అనుకుంటున్నట్టున్నదనీ కూడా ఆప్రకటనలో వున్నది.

యుగోస్లావ్ ప్రభుత్వమంత్రులు త్వరలోనే ఆదేశానికి పోతారనీ, రాజు అనుమతిలేకుండానే టిటోతో జరిగిన ఒడంబడికను ఆచరణలో పెడతారనీ 'డెయిలీ టెలిగ్రాఫ్' విలేఖరి వ్రాశాడు. వాళ్ళు తమ ఇష్టమొచ్చినప్పుడు బెల్‌గ్రేడు పోవడానికి వీళ్ళు ఏర్పడినాయట.

యుగోస్లావ్ మంత్రివర్గం రాజు జారీచేసిన బర్తరఫ్ ఉత్తరువును చర్చించడానికి డాక్టర్ సుబాసిక్ అధ్యక్షతను సమావేశమై, ఆ ఉత్తరువుపై చర్య ఏమీతీసుకో అక్కరలేదని నిశ్చయించింది. అంటే సుబాసిక్ తనే ప్రధాన మంత్రి అని భావించుకుంటాన్నాడన్న మాట. ఈ విషయాన్ని అతడు బ్రిటిషు విదేశాంగమంత్రితోనూ, టిటోతోనూ సంప్రతించతలిచాడనికూడాఅంటున్నారు.

ఆందోళనకరంగావున్న గుంటూరు అనారోగ్యస్థితి

వ్యాధినివారణమార్గాలవెంటనే అనుసరించాలని వైద్యులసలహా

గుంటూరు, జనవరి 23: గుంటూరు పట్టణపు ఆరోగ్యపరిస్థితులు నానాటికి క్షీణించుచున్నవనియు, పట్టణములో మలేరియా, ఇతర వ్యాధులు, శిశువుల మరణము, రోడ్లు, నివాసప్రదేశముల పరిసరములు దుర్గంధభూయిష్ఠమైనవనియు, పురపాలకసంఘమువారు, వారి ఆరోగ్యసిబ్బంది, పబ్లిక్ హెల్తు శాఖవారు, తగిన చర్య యింతవరకు తీసుకొనలేదని; ఇప్పుడైనను తక్షణమే తగిన సదుపాయములు, చర్యలు తీసుకోవలెననియు, లేనియెడల ప్రమాదపరిస్థితులు సంభవించునని నిన్నసాయంకాలము గుంటూరు డాక్టర్ల సమావేశములో యేకాభిప్రాయముగా తెల్పబడెను. శ్రీయుత డా॥ జి. వి. హనుమంతరావుగారు అధ్యక్షతవహించేరు.

రా॥-బి॥ తెల్లాకుల జాలయ్య, మ్యూనిసిపల్ ఛేర్మన్, సంజీవకల్వార్, మ్యూనిసిపల్ కమిషనర్, డా॥ శివరామయ్య, మ్యూనిసిపల్ హెల్తు ఆఫీసరు, జిల్లా హెల్తు ఆఫీసరు, ఈ సభకు వచ్చారు.

డా॥ పొన్నాడ సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుచు, గుంటూరు పట్టణపు ఆరోగ్యస్థితులు నానాటికి క్షీణించుచున్నవనియు, మలేరియా ఇతరవ్యాధులు, శిశువుల మరణములు, లెక్కలను బట్టిచూడగా ఎక్కువగనుచున్నవని చెప్పారు. పట్టణపు రోడ్లు, నివాసప్రదేశములు దుర్గంధభూయిష్ఠమై, యెక్కడ చూచినా పెంటకుప్పలు కనుబడుచుండునని చెప్పారు ప్రజలు పన్నులు యెక్కువ యిచ్చుచున్నను, వారికి తగిన సదుపాయములు చేయకుండుట మిక్కిలి శోచనీయమని చెప్పారు. మలేరియానుండి ప్రజలను కాపాడుటకు నీటి స్కీము, డ్రయినేజి స్కీము మిక్కిలి అవసరమనియు, అంతవరకు మంచినీటి సప్లై, పట్టణ పరిశుభ్రత, మలేరియాను రూపుమాపుటకు అన్వేషించవలసిన మార్గములను గూర్చి విశదీకరించి చెప్పారు. గుంటూరు పట్టణము మధ్యన, లేడీహాస్టల్ కళాశాల, వసతి గృహము, అరండల్ పేటలో తెలగహాస్టలు, కట్టుట బదులు, ఊబయట కట్టవలెనని, పట్టణములో ఖాళీప్రదేశములు పార్కులు, క్రీడాప్రదేశములు నిర్మించి పట్టణము రమ్యముగానుంచుట ముఖ్యమని చెప్పారు గుంటూరు డాక్టర్లు కావలసిన సహాయము చేయుటకు సిద్ధముగా నున్నారని చెప్పారు.

రేషనింగ్ బియ్యమునుగూర్చి చెప్పుచు, కొత్తబియ్యము లేనిపోని వ్యాధులను ప్రజలలో కల్పించినవనియు, తినుటకు యోగ్యమైన బియ్యము అధికారులు సప్లయి చేయవలెనని కోరారు.

డా॥ సి. హెచ్. యస్. జాన్‌గారు తాము నివసించుప్రదేశములో ప్రజల ఉపయోగార్థమై పాకీదొడ్లు లేవనియు, వీధిప్రజలు రోడ్లమీదనే మలమూత్రముల జరుపుచున్నారనియు చెప్పారు. పొగాకు కంపెనీలో పనిచేయుచున్న కూలీలకు, పొగాకుఫ్యాక్టరీ యజమానులు తగిన ఆరోగ్యకరువాయములు చేయుట బాధ్యతయనియు, మ్యూనిసిపల్ హెల్తుడిపార్టుమెంటువారు తగినచర్య తీసుకోవాలె అని చెప్పారు.

డాక్టర్లు పరుచూరి వీరయ్య, నరసింహారావుగార్లు, గుంటూరులోని పాకీదొడ్లు ఏమాత్రము పరిశుభ్రముగా లేవనియు, పురపాలక హెల్తు సిబ్బంది ఎక్కువ శ్రద్ధతో పనిచేయవలెనని కోరారు. మురికి తొట్లు, ఎక్కువ పాకీదొడ్లు నిర్మించుట పురపాలక సంఘపు కర్తవ్యమని చెప్పారు. ఆరోగ్యకమిటీని యేర్పాటుచేసి, వారిచ్చిన సూచనల ప్రకారము పురపాలక సంఘము నడవవలెనని కోరారు.

డా॥ అప్పారావు, డా॥ రామదాసుగార్లు, గుంటూరులో మంచిపాలు దొరుకుట లేదనియు, శిశువులకు ఈ చెడు పాలవల్ల, జబ్బులు సంభవించుచున్నవనియు, అందువలన పురపాలక సంఘము పాలు ప్రజలకు చౌకధరలతో సప్లయి చేయు సహకార సంఘము స్థాపించవలెనని కోరారు.

అగ్రకులుల కోరికమీద డా॥ శివరామయ్యగారు (మ్యూనిసిపల్ హెల్తు ఆఫీసరు) మాట్లాడుచు, తాము క్రొత్తగా ఈ పురమునకు బదిలీచేయబడితిమనియు, ఉపన్యాసకుల సూచనలను గమనించి, తమ ఆరోగ్యసిబ్బంది సరిగా పనిచేయునట్లు చూచెదమని చెప్పారు.

మ్యూనిసిపల్ కమిషనరు శ్రీ సంజీవకల్వార్‌గారు మాట్లాడుచు పురపాలక సంఘమువారు ఎక్కువ మురికితొట్లు, ప్రజల ఉపయోగార్థమై పాకీదొడ్లు ఎక్కువగా నిర్మించెదమని చెప్పారు. కాని గుంటూరు ప్రజలలో ముఖ్యముగా ఆరోగ్యవిషయమును గూర్చి విజ్ఞానవంతులు, డాక్టర్లు ఎక్కువ ప్రబోధము చేయవలెనని కోరారు. ఈ ప్రజలు రోడ్లను, నివాసయోగ్యమైన ప్రదేశములను మలమూత్రాదులచే పాడు చేయుగూడదని చెప్పారు 'మలేరియా విషయము' తదితర విషయములను గూర్చి యేమేమి చర్యలు తీసుకోవలెనో తప్పక తీసుకొంటామని చెప్పారు. తాము ప్రజాసేవకయుటకు సంసిద్ధులుగా నున్నామని చెప్పారు.

శ్రీయుత రా॥ బ॥ తెల్లాకుల జాలయ్య శ్రేష్ఠిగారు సమావేశములో యిచ్చిన పతి సూచనకు బదులు చెప్పుచు, ఈ సలహాలను అతిజాగ్రత్తతో గమనించి హెల్తుసిబ్బంది వారు చక్కగా పనిచేయునట్లు చూస్తామని చెప్పారు. డాక్టరు తమకు కావలసిన సహకారము యిస్తామని వాగ్దానము చేసినందుకు తమ కృతజ్ఞత తెల్పిరి.

మునిసిపల్ ఉద్యోగులు సమాధానాలు ఇచ్చిన తరువాత గుంటూరు నగరంలో ప్రజల ఆరోగ్యం ప్రమాద పరిస్థితులలోనికి రానన్నందున పురపాలకసంఘంవారు, ప్రజారోగ్యశాఖవారూ వెంటనే తగిన చర్య తీసుకోవాలని కోరుతూ ఒక తీర్మానం చేయబడింది.

ఇందు విషయమై జరిమెమొరాండంను తయారు చేయడానికి డాక్టర్లు జి. వి. హనుమంతరావు; పి. సుబ్రహ్మణ్యం, ఎం.ఎస్. చలపతిరావు, పరుచూరి వీరయ్య, ద్వారకాబాయి, సి. హెచ్. యస్. జాన్‌గార్లతో ఉపసంఘం నియమింపబడింది.

జయప్రకాశ్ నారాయణ్ కేసు

లాహోరు, జనవరి 24: శ్రీయుతులు జయప్రకాశ నారాయణ రామమనోహర లోహియాలను జనవరి 30 న కోర్టులో హాజరుపరచవచ్చుననీ, అరోజున వారి హెబియస్ కార్పస్ పిటీషన్ హియరింగు జరుపుకుందనీ లాహోరు హైకోర్టుజడ్జి, జస్టిస్ మహమ్మద్ మునీరు ఉత్తరువు చేశాడు.

గంటలపంచాంగం

తారణ సం॥ మాఘ శు॥ ద్వాదశి 1945 సం॥ జనవరి 25 గురువారం
శు॥ ద్వా ప 12-50 మృగ ప 2-17 వర్జ్యం రా 10-41 మొ 12-17 కు.
శు॥ త్రయోదశి జనవరి26శుక్రవారం
సు॥ త్ర ప 12-12 శ్లర్ధ్వ ప 2-18 వర్జ్యం రా 2-23 మొ 5-11 కు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ మాఘ శు॥ ద్వాదశి
గురువారము.

పాలసరఫరా

చెన్నపట్నంలో పాల సరఫరా సమస్యను గురించి ఆలోచించేందుకు గత 8 వ తేది మేయరుగారొక సభ నేర్పాటు చేశారు. ఆ సమావేశంలో జరిగిన చర్చ ఫలితంగా నగరవాసులకు కొదువ లేకుండా పాలు సరఫరా చేయటానికి కార్పొరేషను వారొక స్కీము తయారు చేశారు. ఈ స్కీమును అమలు జరిపేనిమిత్తం ఏటేటా రు 20 లక్షల విరాళమిమ్మని ప్రభుత్వంవారిని కోరుతూ కార్పొరేషను సభవారు నిన్నటి సభలో తీర్మానించారు. నగరంలో జనాభా హెచ్చుకాకపూర్వం మామూలుగా రోజుకు 30 మొదలుకొని 40 వేల పడుల పాలు కావలసి వచ్చేవి. యుద్ధానంతరం పట్టణ జనసంఖ్య 12 లక్షలు దాటింది. ప్రస్తుతం ప్రతినిత్యం పది, పదిహేను వేల పళ్లపాలు తక్కువ సప్లయి అవుతున్నవి. సప్లయి వృద్ధిచేసి ఈ కొరత భర్తీచేయడానికిన్నీ, ముఖ్యంగా శిశువులకూ గర్భిణీ స్త్రీలకు రోజుకు ఒకటిన్నర ఆశాకు పంతున పాలు సరఫరా చేసేందుకు నూ ఈ స్కీము వుద్దేశించబడింది.

నిన్నటిసభలో మేయరుగారు చెప్పినట్టు, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వంయొక్క భాగ్యమనటానికి సందేహంలేదు. ప్రజల ఆరోగ్య పోషణకు పాలను మించిన వస్తువు లేదు. పాలు లభించక ప్రజారోగ్యం నానాటికీ క్షీణిస్తూవుండే టప్పుడు, 'పిసినిగొట్టు వలె ప్రభుత్వం డబ్బంతా కూడబెట్టి ఎన్నడో యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యాలకు వినియోగిస్తామనడం' వివేకుల లక్షణంగాదు. కమిషనరుగారు స్కీమునుగురించి మాట్లాడుతూ మదరాసు చుట్టుపక్కల గ్రామాలనుంచి కావలసినన్ని పాలు సప్లయికాగలవనీ, వాటిని సక్రమంగా ప్రజలకు అందజేయటంలోనే లోపమేర్పడుతున్నదనీ చెప్పారు. సహకార సంఘాలద్వారాను, ప్రైవేటు వర్తకుల మూలంగాను ప్రస్తుతం జరుగుతూవుండే సరఫరావిధానం తృప్తికరంగా పనిచేయడం లేదని తేలిపోయింది. కాబట్టి, పరిసర గ్రామాలలో పాలు కొని, సక్రమంగా వాటిని పౌరుల కందజేసేందుకు మరేదైనా మార్గం ఆలోచించవచ్చు. కంట్రాక్టరుల ద్వారా సప్లయి చేయించటమే తప్పనిసరి అయినప్పుడు పాలలో కల్తిలేకుండాను, సరసమైన వెలలకు సరఫరా అయ్యేట్టున్నూ చూడటంఅవసరం. యుద్ధానికి పూర్వం వుండే వెలకంటె ప్రస్తుతం పాలధర మూడు రెట్లు పెరిగింది. ఇంత విపరీతంగా పెరిగిపోవటంవల్ల సామాన్యుల యిండ్లలో పాలు కొనడం పడగదేరుకొన్నట్టు అవుతున్నది. కాబట్టి, చౌకధరకు పుష్కలంగా పాలు లభించే విధానం అవలంబించాలి. బొంబాయి ప్రభుత్వంవారు బొంబాయి నగర విషయంలో పాల సమస్యను తృప్తికరంగా పరిష్కరించారు. ఈ రాష్ట్రప్రభుత్వం కూడా కార్పొరేషనువారికి తోడ్పడి, ప్రజల అవసరాన్ని వెంటనే తొలగించడం అవశ్యకర్తవ్యం.

మద్రాసు ట్రాములు

ట్రాములరద్దు వివయంలో మదరాసు, బొంబాయి కలకత్తా నగరాలకు ఎంతో వెనుకబడివుండటం సుప్రసిద్ధం. ట్రాంవేకంపెనీవారు తమ స్వలాభాన్ని తప్ప, పౌరసౌకర్యాలను ఆటే పాటించకపోవడమే ఇందుకు కారణం. పట్టణంలో జనసంఖ్య అపరిమితంగా పెరిగిపోయినప్పటికీ ట్రాముబండ్ల సంఖ్యమాత్రం తదనుగుణంగా హెచ్చుకాలేదు. ఆవున్నట్రాములైనా పాతబడి, అనుపయోగమైన స్థితిలోవున్నవి. ఈ రోజులలో ట్రాముబండ్లలో తావు దొరకటమే దుర్ఘటం. ఒకవేళ తావు చిక్కినా, ట్రాము ప్రయాణం సాముచేయడం వంటిది. ఈ వెతలు పడలేక ముదుసలులు, స్త్రీలు మొదలైనవారనేకులు ట్రాములలో ప్రయాణించటమే మానుకుంటున్నారు. మేయరుగారీ దుస్థితినంతా గమనించి, తగిన చర్య పుచ్చుకొనవలసిందిగా కమిషనరుగారికి తెలియజేశారు. కమిషనరుగారు సమగ్రమైన విచారణకు కావించి, కంపెనీవారితోను, అధికారులందరితోను సంప్రదించి, ప్రజల యిబ్బందులను తొలగించుతారని ఆశిస్తున్నాము.

చెయ్యేరు - సగిలేరుల ప్రాజెక్టుల అవసరం

జిల్లా కలెక్టరుగారి ఉపన్యాసము

కడప, జనవరి 23: నిన్న సాయంకాలం ముద్దుకృష్ణ నాటకశాల భవనములో జిల్లాకలెక్టరుగారి దర్బారు జరిగింది. కడప ఏరియా రేమనింగ ఆఫీసరు శ్రీ సి. బాలసుబ్రహ్మణ్యపిళ్లగారికి రావుసాహెబ్ బిరుదు-బాజీని కలెక్టరు శ్రీయస్. కె. స్టీవెన్సుగారు ఇచ్చినారు.

ఈసందర్భములో కలెక్టరుగారి ఉపన్యాసములోని ముఖ్యాంశములు.

"ఈ కడపజిల్లాలో అభివృద్ధికిగాను బడ్జెలులూకా రైతులు సగిలేరు ప్రాజెక్టు కట్టవలెనని కోరినారు. ఇది ఫలవంతమగు అయ్యేటట్లుగా ఉంది. సగిలేరుకు వంకమర్రి గ్రామముదగ్గిర ఆనకట్టకట్టి ఆనీటినిఇప్పుడున్న రెండుచెరువులలోకి పోయేట్టుచేస్తే ఆ రెండుచెరువులకింద ఉన్న ఆయకట్టుకున్నూ సమృద్ధిగా నీరు ఉంటుంది. వెయ్యి ఎకరాల భూమిలో తరి సాగుచేయడానికి వీలుఅవుతుంది. తరి సాగే కాకుండా మెట్టసాగుకున్నూ నీరు ఉంటుంది. ఆర్థికముగా ఈ స్కీము ఫలవంతముగా ఉంటుందని రెవిన్యూ అధికారులు అభిప్రాయపడినారు. అతి త్వరలో ఈ ప్రాజెక్టుపని ఆరంభము కావచ్చును

ఈవిధంగానే రాజంపేట తాలూకాలో చెయ్యేరుకున్నూ ప్రాజెక్టు అవసరము. రాయచోటి తాలూకాలో రాయవర్గం దగ్గర ఆనకట్టకట్టి రిజర్వాయరు ఏర్పాటు చేస్తే పదివేల ఎకరాల భూమిలో తరి సాగుకు వీలు అవుతుంది. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి అయితే ఈ జిల్లాలో పశ్చిమభాగమైన ఇబ్బందిన్నీ ఉండకుండా పోతుంది.

1944 సం॥ రంలో పరిపైరు ఎక్కువగా అవుతున్న ప్రదేశాలలో నుంచి పన్నులు వసూలుచేయడం ఆపివేయడమైనది. ఈ సంవత్సరం పన్నులు వసూలుచేయడం జరుగుతుంది. ఈ పన్నులు వసూలుచేయడం వలన ప్రజలకు ఎంతో లాభం కలుగుతుంది. ఈ పన్నులు వసూలుచేయడం వలన ప్రభుత్వానికి రాబడి అధికమవుతుంది. ఈ రాబడి ప్రజల అభివృద్ధికి వినియోగపడ

గండికోట ప్రాజెక్టు

రైతుల అపోహలు

జమ్మలమడుగు, జనవరి 22: ఈ ప్రాజెక్టు విషయములో ప్రభుత్వంవారు కొన్ని ప్రశ్నలు తయారు చేయించి రైతుల అభిప్రాయాలకోసం పంపించినారు. ఇందు కోసం స్పెషల్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు నిచారిస్తూ ఉన్నారు. ఈ ప్రాజెక్టువల్ల ఏమిలాభమో రైతులకు తెలియకుండా ఉంది. పత్తి, వేరుశెనగ మొదలైన పయిర్లకంటే వరిపయిరువల్ల ఎక్కువ లాభము రాదు అనిన్నీ, అంతేకాకుండా వరిసాగువల్ల భూమి అంతా నీళ్లలో ఉంటుంది కాబట్టి దోమలు మొదలైన క్రిమికీటకాలు యెక్కువయి మలేరియా ఇప్పటి కన్నా యింకా ఎక్కువ అవుతుందనీ అనుకొంటున్నారు. పైగా ఈ ప్రాంతము అంతా నల్లరేగడ అయి ఎండుటకు (సంజకు) లాయకుకాదనీన్నీ, అంతేకాకుండా వరిపయిరుకు ఎక్కువగా ఎరువు వేయవలసి ఉంటుందనిన్నీ రైతులు బీదవారయినందువల్ల ప్రతివారికీ ఆపనిచేయడం సాధ్యము కాదనిన్నీ కొంతమంది రైతులు ప్రాజెక్టు విషయములో విముఖులుగా ఉన్నట్లున్నూ తెలుస్తూఉంది. అయితే కొంతమంది పెద్దలు ఈ అభిప్రాయాలు తప్పు అని రైతులకు నచ్చచెపుతున్నారు. ఇంకా ఈ విషయములో ప్రచారము జరగవలసి ఉంది.

ఈ ప్రాజెక్టువల్ల జమ్మలమడుగు, పొద్దుటూరు, కమలాపురం, కోయిలకుంట్ల తాలూకాలలో నీరుపారి ఒక లక్ష యకరాల భూమి తరిపంటకు సాధ్యము అవుతుంది.

రైతులకు కలుగుతున్న అపోహలను ప్రజానాయకులు పోగొడుతూ ప్రచారము సాగవలెనని ఈ ప్రాంతాలలో పెద్దలు అభిప్రాయ పడుతున్నారు.

గండికోట ప్రాజెక్టు

గండికోట ప్రాజెక్టు పని విషయమై ధర్నాప్రజానీకపుటకును యే యే గ్రామాలగుండా, ఎవరెవరి భూములనుండా ప్రాజెక్టు కాలువలు పారునో ఈ వివరములు తెలుసుకొనుటకుగాను 6 మంది స్పెషలు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు ఈ నెల పనిచేయుచున్నారు. 6 మాసములు వీరు పనిచేయుదురు. 2 ముఖ్య కాలువలు, ఒకటి పెద్దా పసపుల, నొస్సం గుండా, రెండవది పెద్దా నూరు గుండా పారునని తెలియుచున్నది. అయితే ప్రాజెక్టు కట్టడం ఆరంభము అగుటకు ఇంకా కొన్ని సంవత్సరములు (యుద్ధానంతరము) పట్టునట. ప్రాజెక్టు పని అంతా ఇంకా విచారణ దశలోవున్నది.

సభలు-సమావేశములు

ఆంధ్ర రాష్ట్ర ప్రెసు వర్కర్సు యూనియను గుడివాడ బ్రాంచి ప్రథమ వార్షికోత్సవము 28-1-45 వ తేదీ ఆదివారము రాష్ట్ర యూనియను అధ్యక్షులైన ఇల్లూరి తాతయ్యగారి అధ్యక్షతను జరుగును. ప్రారంభకులు – బనిసెట్టి అప్పారావు, జండా ప్రతిష్ఠాపకులు యస్. శోగారావుగారు.

8-వ ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభ

తెనాలి, జనవరి 21: తెనాలి తాలూకా దుగ్గిరాలలో మార్చినెలలో 8 వ ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభ జరుపుటకుగాను తాత్కాలికంగా ఆహ్వాన సంఘము శ్రీ మాకినేని బసవ పున్నయ్యగారి అధ్యక్షతను ఏర్పడినది. గుంటూరు జిల్లారైతు సంఘాధ్యక్షులు శ్రీ కొల్లా వెంకయ్యగారు, కన్వీనరుగా ఎన్నుకోబడిరి. కోశాధ్యక్షులు శ్రీ వనాలి రెడ్డి శివలింగప్రసాదుగారు శ్రీ కడియాల గోపాలరావు, రావి సత్యనారాయణగార్లు సభలో పాల్గొనిరి.

ఆర్యసమాజ చతుర్థ వార్షికోత్సవము

పరంగల్లులో 26,27, 28 జనవరి శుక్ర, శని, ఆదివారములలో శ్రీ ఓడపెల్ల నరసింహంగారి దొడ్డిలో వైవార్షికోత్సవము జరుగును. శ్రీ పం. వడ్లమూడి వెంకటకృష్ణంగారు, ఉభయభాషాప్రవీణులు, శ్రీమతి యస్. హనుమాయమ్మగారును తెలుగులో ఉపన్యసించెదరు. శ్రీ పం. మదనమోహన్ వేదాలంకార్, స్వామిసత్యదేవజీ, పం. పూర్ణచంద్రజీగార్ల వ్యాఖ్యానములు జరుగును. పం. నరేంద్రజీచే ధ్వజారోహణము గావింపబడును.

వీరేశలింగకవిసమాజ 47-వ వార్షికోత్సవం

భీమవరంతాలూకా కుముదవల్లి గ్రామంలోని శ్రీ వీరేశలింగకవి సమాజ గ్రంథాలయ 47 వ వార్షికోత్సవం ఈనెల 28 వ తేదీన శ్రీయుత దాట తిరుపతిరాజు (బి. ఏ., బి. ఎల్. వకీలు, నర్సాపురం) గారి అధ్యక్షతకింద జరుగుతుంది. మంతెన రామచంద్రరాజు బి. ఎ. బి. ఎల్. గారు ప్రారంభోత్సవం జరుపుతారు.

రినేజన్స్ క్లబ్

కాకినాడ 'రినేజన్స్‌క్లబ్' ప్రథమ వార్షికోత్సవం జిల్లామునసబు శ్రీ పి. వి. రంగారావు బి. ఏ. బి. ఎల్. గారి అధ్యక్షతన ఫిబ్రవరి 3, 4 వ తేదీలలో జరుగుతుంది.

పచ్చయప్ప కళాశాల ఆంధ్రసాహిత్యసమితి

వార్షికోత్సవాల సమాప్తి

చెన్నపురి, జనవరి 24: పచ్చయప్ప కళాశాల ఆంధ్రసాహిత్య సమితి వార్షికోత్సవాలు నిన్న సాయంత్రంతో ముగిసినవి. అడ్వొకేట్ జనరలు పి. వి. రాజమన్నార్‌గారు నిన్నను అధ్యక్షత వహించి సాహిత్య సమితికి రూ 116 ల విరాళాన్ని ప్రకటించి, సమితి తరపున బహుమతులు పంచిపెట్టారు.

ఈ వార్షికోత్సవాలు జనవరి 19 వ తేదీన వక్తృత్వ పోటీతో ప్రారంభమై 5 రోజులు జరిగినవి. రెండో రోజు సాజహాన్ నాటకం ఆడారు మూడో రోజు సాయంత్రం తారా దినోత్సవం చేశారు. నాల్గోరోజున శివాజీ నాటకం ఆడారు. ఆఖరు రోజున కూచిపూడివారు శ్రీ వెంపటిసత్యనారాయణ, సోదామిని భరతనాట్య ప్రదర్శనం జరిగింది శ్రీ ఎం. యస్. రామారావు గారు సంగీతం అమర్చారు.

శ్రీ పి. వి. రాజమన్నారుగారు నాట్య కళకున్న అగ్రస్థానాన్ని వివరిస్తూ, వెనక కళలకు గాని, కవిత్వానికి గాని, నాట్యానికి గాని ఒక శాస్త్రం అంటూ ఉండేదనీ, భారతీయశిల్పం, నాట్యం, కళలు ప్రశస్తమైనవనీ, డా॥ నారాయణస్వామి నాయుడుగారు ఆర్థిక శాస్త్రవేత్త యేగాక తాండవలక్షణం అనే గ్రంథంపరిష్కరించారనీ చెప్పారు. కూచిపూడివారు అనూచానంగా వస్తూన్న ఆంధ్ర నాట్యాన్ని నిల్పి విజ్ఞాన సరస్వతిసేవ చేస్తూ ఆంధ్రుల ప్రతిభ నిలిపినందుకు కృతజ్ఞులమన్నారు.

అనంతరం శ్రీ సత్యనారాయణ సోదామినులకు సమితి తరపున అధ్యక్షులు రజత పాత్రల బహూకరించారు. శ్రీ ఎం. ఎస్. రామారావుగారికి విద్యార్థి ఓబుళరెడ్డిగారు ఒక బహుమతి నిచ్చారు. శివాజీ పాత్ర ధరించిన శ్రీ ఎం. ఎస్. సూర్యనారాయణగారికి శ్రీకాకుళస్వామినాయుడుగారొక బంగారు పతకాన్ని, దుర్గాబాయి పాత్రధారి, భవాని ప్రసాద్‌కు ప్రిన్సిపాల్ నారాయణస్వామి నాయుడుగారొక బంగారు పతకాన్ని ఇస్తామని వాగ్దానం చేశారు. శ్రీ కొండముది గోపాలరాయశర్మగారు భవాని మాత పాత్రధారి శ్రీ కొత్తూరి వెంకటరమణరావుకొక బంగారు పతకాన్ని ఇస్తామన్నారు. శివాజీ నాటకాన్ని చక్కగా ప్రదర్శించారు. దానికి జంపన చంద్రశేఖరరావుగారు సారథ్యం చేశారు.

శ్రీ ఎం. రామానుజరావు నాయుడుగారు 5 రోజులు ఉత్సవాలకు వచ్చి జయప్రదంగా నిర్వహించటానికి తోడ్పడిన పెద్దలకూ పిన్నలకూ, స్త్రీలకూ పురుషులకూ, సారథి, రేణుకా, జెమినీ ఆర్కెస్ట్రా వారికీ శ్రీ రాజమన్నారుగారికీ అభినందనాలు తెలిపారు.

అ. భా. టెన్నిసు పందెములు

విఖ్యాత యోధులు పోటీ చేస్తారు

మదరాసు, జనవరి 23: ఫిబ్రవరి 1 వ తేదీనుండి మదరాసులో ప్రారంభమయ్యే అఖిల భారత టెన్నిసు పందెముల పోటీల నిర్ణయం నిన్నరాత్రి జరిగింది.

పురుషుల సింగిల్సుకు 70 మంది, డబుల్సుకు 42 జట్లు మిక్సెడు డబుల్సుకు 14 జట్లు, స్త్రీల సింగిల్సుకు రిమంది, డబుల్సుకు 8 జట్లు పోటీ చేస్తున్నారు.

సింగిల్సులో గౌస్ మహమ్మద్ కూపర్ బి. ఆర్. కపిలపతి, ప్రేమపాంథి కౌసు సెన్ నారాయణరావు, దిలీప్‌బోస్ యస్. కృష్ణస్వామి, వైసింగు జానకిరామయ్య, ఇస్రాద్ హుసేన్ మున్నగు విఖ్యాత యోధులు పాల్గొంటారు. స్త్రీలలో మిస్ ఉడ్‌బ్రిడ్జి, మిసెస్ సింగు, మిస్ మర్చంటు, మిస్ కేతారాదేవధరు, మిసెస్ బి. ఆర్. కే. అయ్యంగారు మున్నగువారు పోటీచేయగలరు.

టెన్నిసు పందెముల ముఖ్యమైన ఆటలు చెన్నపురి ఆంధ్రమహాసభ కోర్టులోను ప్రిలిమినరీ రౌండు ఆటలు నగరంలో మరి మూడు చోట్లలోను జరుగును.

శ్రీ తిరుమలరావుగారికి ఎక్కువ వోట్లు

గుంటూరు, జనవరి 21: గుంటూరు జిల్లాలో గుంటూరు పట్టణములో, ఇతర ప్రాంతములలో శ్రీయుత మొసలిగంటి తిరుమలరావుగారికి 'ఓట్లు' ఎక్కువగా వచ్చినట్లు తెలియుచున్నది. చీరాల గ్రామములోకూడ శ్రీ తిరుమలరావుగారికే ఎక్కువ ఓట్లు వచ్చినట్లు తెలియుచున్నది.

సర్ డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు గుంటూరుకు ఈదినము విచ్చేశారు.

ఇండియన్ సైన్సు కాంగ్రెసుకు చెందిన శ్రీయుత డాక్టరు కివ్వాల్‌మత్వానీగారు ఎం. ఎ., పి హెచ్. డి. ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలల తరపున, 18 తేదీనుండి 20 వ తేదీవరకు "శాస్త్రము" గురించి మూడు ఉపన్యాసములు ఇచ్చారు. (స్వ. వి.)

పంజాబు నాయకులతో చర్చలు

సర్ సప్రూ ప్రకటన

లాహోరు, జనవరి 23: పంజాబు హిందూ, సిక్కు, జాతీయ మహమ్మదీయ పక్ష నాయకులతో మూడు రోజులు తీరిక లేకుండ సంభాషణలు జరిపిన మీదట సప్రూ సామరస్య సంఘమువారు నిన్న సాయంత్రము గవర్నరుతండి బయలుదేరి వెళ్లిరి. వెళ్లిపోవుటకు పూర్వము పత్రికా ప్రతినిధులు సర్ సప్రూగారిని కలిసికొని "సామరస్య సంఘమును వదలిపెట్టి రావలెననిడా॥ ముఖర్జీగారిని కోరుటకు హిందూ మహాసభవారు నిశ్చయించిరిగదా! ఇందువిషయమై మీ యభిప్రాయమేమి?" అనియడుగగా వారిట్లు చెప్పిరి: స్థితిగతులు అపోహలకు కారణమగుచున్నవి. హిందూమహాసభాధ్యక్షుడగు డా॥ ముఖర్జీగారు సామరస్య సంఘసభ్యుడు కాడు. ఈ కారణముచే ఆయన సంఘమును వదలిపెట్టి వెళ్లు ప్రమేయమే లేదు "మీరు కలకత్తా వచ్చినప్పుడు మిమ్ములను కలిసికొని మాటలాడెదను" అని॥ డా॥ ముఖర్జీగారు నాకు వ్రాసియున్నారు. త్వరలోనే ఆయనను నేను కలిసికొన ఉద్దేశించుచున్నాను. హిందూమహాసభ వారు చేసినట్లు ప్రకటింపబడిన నిర్ణయమువల్ల డా॥ ముఖర్జీగారి వైఖరి మారినదేమో నేను చెప్పజాలను. మారినప్పటికి, మారకపోయినప్పటికి ఆయనను కలిసికొనగోరుచున్నాను ఉత్తరము వ్రాసెదను. ఆయన నన్ను కలిసికొన నిరాకరించి నప్పటికి నాబాధకము మారదు.

పంజాబు హిందువులయొక్కయు సిక్కులయొక్కయు దృక్పథము విషయమై తనకు క్రొత్తసంగతు లనేకము తెలిసినవని సర్ సప్రూగారు చెప్పిరి. భారతదేశ విభజనమునకు తాము ప్రతికూలురనియు, ముందుగూడ దానిని ప్రతిఘటించుచుందురనియు, మహమ్మదీయ జాతీయవాదులు సర్ సప్రూగారితో చెప్పిరని తెలియుచున్నది. లీగువారి పాకిస్థాను కోర్కె నంగీకరించుటకు తాము ప్రతికూలురని హిందూ నాయకులు చెప్పినట్లు తెలియుచున్నది. విద్యకై తమకు యెక్కువ సౌకర్యములు కావలెననియు, తమ ఆర్థిక స్థితిని బాగుపరుచుకొనుటకు యెక్కువ సౌకర్యములు కావలెననియు నిమ్నజాతి నాయకులు తెలిపిరి.

డా॥ అంబేద్‌కరుగారి భావాలు మారినవా?

బొంబాయి, జనవరి 21: ఇండియా ప్రెస్ సర్వీస్ ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు: 'థాట్సు ఆన్ పాకిస్థాన్' అను డా॥ అంబేద్‌కరుగారి గ్రంథముయొక్క రెండవకూర్పు పూర్తి కావచ్చుచున్నది. దాదాపు ఒక మాసం రోజులలో అది ప్రకటింపబడును. మొదటికూర్పు తరువాత యిప్పటివరకు జరిగిన సంఘటనలు, గాంధి-జిన్నా సంభాషణలు ఈ కూర్పులో చేర్చబడినవని చెప్పుచున్నారు. మొదటి కూర్పులో డా॥ అంబేద్‌కరుగారు పాకిస్థానును సమర్థించియుండిరి. కాని ఆయన వైఖరిలో చాలా మార్పు కలిగినదనియు, రెండవకూర్పులో సాంఘిక మతవిషయాదులు విషయమై విప్లవము జనకమగు మార్పు కన్పట్టునని యూ తెలియుచున్నది. చాలకాలమునుండియు డా॥ అంబేద్‌కరుగారు హిందూమతముపై ధ్వజమెత్తుచున్న సంగతి అందరికి తెలిసియేయున్నది. ఇప్పుడు హిందూమతము విషయమై ఆయన భావములు మారినవనియు అత్యంత ప్రాచీనమగు ఈమతము యెడల ఆయన ఆదరభావము చూపుచున్నాడనియు తెలియుచున్నది. హిందూమత గ్రంథములను బాగుగా చదువుటవల్లను, హిందూమత దర్శకులగు పండిత మూలవ్యాఖ్యలతో కాశీలో యిటీవల చర్చించుటవల్లను డా॥ అంబేద్‌కరు వైఖరి మారినదని చెప్పుచున్నారు.

ఇటీవల ఒకసారి పూనా వెళ్లినప్పుడు డాక్టరుగారు వైదికధర్మ ప్రచారమునకై యేర్పరుపబడిన ఒకసంస్థకు వెళ్లి, ఒకయజ్ఞము, ఆయజ్ఞం సందర్భమున జరుగు కర్మకాండను జాగ్రత్తగా తిలకించిరనియు, వాని అర్థమును తెలిసికొనరనియు ఇందువిషయమై యెక్కువగా పరిపఠగోరిరనియు ఈ సందర్భమున తెలుపదగును.

ఉత్తరాలకు ఆంక్ష

బర్లిన్, జనవరి 22: ఒకళ్ళు కొకళ్ళు వేరే వేరే చోట్ల ఉన్నవాళ్ళు ఉత్తరాలు రాసుకోవాలంటే కొద్దులు వ్రాసుకోవలసిందే గాని కవర్లల్లో ఉత్తరాలు పెట్టి వ్రాసుకోకూడదు. ఉన్న ఊళ్ళోనే అయితే ఇంకా ఇలాటి ఉత్తరాలు రాసుకోవచ్చునని జర్మన్ ప్రభుత్వం ఆజ్ఞాపించినట్లు జర్మన్ ఓవర్సీస్ న్యూస్ ఏజన్సీ తెలిపినది.

చెన్నపట్నానికి పాల సప్లయి

ఏటా 20 లక్షలగ్రాంటు కావాలని కార్పొరేషను తీర్మానం

చెన్నపురి, జనవరి 24: చెన్నపట్నంలో పాలకరువు తీర్చటానికి మద్రాసు కార్పొరేషనువారు నిర్వహించవున్న పాలసప్లయి స్కీముకు ప్రభుత్వంవారు ఏటా రూ 20 లక్షలు గ్రాంటు నివ్వాలని నిన్న సాయంత్రం మేయరు రాధాకృష్ణపిళ్ళగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో మద్రాసు కార్పొరేషనువారు తీర్మానించారు.

కమిషనర్ షెనాయ్‌గారు ప్రయివేటు యజమానులవల్ల అదనపు పాలు సప్లయి చేస్తారనీ, రెండేళ్లలోపు పిల్లలకు ఒక అళాసు చొ॥న, 2,-5 ఏళ్ల మధ్యవారికి $1\frac{1}{2}$ అళాసు, చొ॥న చూలింతరాలికి, బాలింతరాలికి $1\frac{1}{2}$ అళాసు పాలు దొరికేట్లు చెయ్యటం వారి విధానమన్నారు.

చెంగల్వరాయనుగారు పై తీర్మానాన్ని ప్రతిపాదించగా పలువురు ఉపన్యసించిన మీదట తీర్మానాన్ని ఆమోదించారు.

ఆరోగ్య-పన్నుల స్థాయీసంఘానికి బాలసుబ్రహ్మణ్యంగారు, జి. సెల్వపతి చెట్టిగారు ఆర్థిక స్థాయిసంఘానికి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ఆస్తి ట్రాన్సఫరులో 3% పన్నును కార్పొరేషనువారు విధించ ప్రభుత్వం వారిని కోరారు.

త్యాగరాయనగరం శివజ్ఞానంరోడ్డునందున్న స్థలాన్ని అసలు ఖరీదు వడ్డీతో ఫ్రెండ్ ఆర్ట్సు సొసైటీవారికి అమ్మటానికి సభవారు అనుమతించారు. వచ్చేనెల రిప్పన్ భవనాల్లో జరుగనున్న ఇండియన్ రోడ్ కాంగ్రెసు 9 వ సమావేశ ప్రతినిధులకు తేనీటి విందుకు రూ 300/- మంజూరు చేశారు. మద్రాసు జంతుప్రదర్శనశాలకు క్రూరమృగాలను తేవటానికి రామానుజం చెట్టిగారికి దాదిభక్షాల మంజూరుచేశారు అంకటితో సభ ముగిసింది.

ఆంధ్ర మహిళలకు

సరోజిని సందేశం

చెన్నపురి, జనవరి 22: శ్రీమతి సరోజినీదేవి నుద్దేశించి విడచిన ఇవాళ వెళ్లే పూర్వం ఈ క్రింది సందేశం ఇచ్చింది:— ఆంధ్రమహిళాసభ సభ్యురాండ్రకు నా అభినందనాలు. వారు నా ఎడ కనుపరచిన అనురాగానికీ, దయకూ, మర్యాదకూ, నేనెంతయో కృతజ్ఞురాలను జాతీయకళను, సంగీతాన్ని పునరుద్ధరించటానికీ, విద్యకూ, సంఘసంస్కరణకూ వారు చేస్తూన్న అద్భుత కృషిని నేను చూడగలిగేట్టు చేసినందుకు చాలా కృతజ్ఞురాలను.

జాతిభేదాలకు అతీతమై, ప్రపంచ నారీబృందానికంతకూ సామాన్యమైన మహితాదర్శములకు తగినట్లు ఆంధ్ర మహిళలు ప్రవర్తింతురుగాక!

వీడ్కోలు విందులు

తెనాలి, జనవరి 18: తెనాలిలో రేవనింగు ఆఫీసరుగానుండి ప్రస్తుతం గుంటూరుకు బదిలీ అయిన జనాబ్ హమీదు హుస్సేన్ సాహెబుగారి గౌరవార్థం తెనాలి మహమ్మదీయసంఘము క్రీడరపునను, కాఫీ భోజన హోటల్ పొత్రయిట్ల సంఘము పక్షమునను, రేవనింగు మిల్లు ఉద్యోగులు పక్షమునను అల్పాహారవిందులు జరిగినవి:

కీ॥ శే॥ పొన్నాడ అప్పలస్వామి గారు

తెనాలి, జనవరి 21: తెనాలిలో నాయీ బ్రాహ్మణ సంఘమునకు జెంది సంఘాభివృద్ధికై నిరంతరము పాటుబడిన శ్రీ పొన్నాడ అప్పలస్వామిగారు హృదయ చలన మాగిపోవుటచే నిన్నటిదినం మృతి నొందిరి. (స్వ. బి.)

కాల్వఖూనీ నేరము

పదకొండో ముద్దాయికి బెయిలు

కర్నూలు, జనవరి 22: కాల్వఖూనీ నేరములో ఇదివరకు కొంతమంది ముద్దాయిలు బెయిలుమీద విడుదల అడిగినప్పటికిన్నీ సెషన్సుజడ్జిగారు అంగీకరించలేదు. పదకొండోముద్దాయి ఎల్లారెడ్డి అనే అతడు "అపాయకరమయిన వ్యాధి"తో బాధపడుతున్నట్లున్నూ అందువల్ల బెయిలుమీద విడుదల చేయవలసిందనిన్నీ అర్జి మొన్న శుక్రవారము దాఖలు అయింది. జిల్లా మెడికలు ఆఫీసరుగారు వ్యాధి అపాయకరము అయిందే నని తెలియజేసినందువల్లనూ పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు జామీనుమీద విడుదలచేయడానికి వ్యతిరేకాభిప్రాయము తెలియజేయనందువల్లనూ ఎల్లారెడ్డిని రు 500 లకు స్వంతపూచీమీదను అదే మొత్తానికి మరి యిద్దరి పూచీమీదను విడుదలచేస్తూ సెషన్సుజడ్జిగారు ఉత్తరువులు చేసినారు.

కాల్వఖూనీనేరము- కిందటి సంవత్సరము జూన్ నెల 27 వ తేదీన కాల్వ గ్రామములో సుబ్బన్నాచారి అనే వృద్ధ బ్రాహ్మణుణ్ణి చంపి అతనితాలూకు ఇద్దరు స్త్రీలకు మరి నలుగురు నౌకర్లకూ తీవ్రగాయాలు చేసిన నేరములో 25 మంది ముద్దాయిలు సెషన్సుకు కమిట్ అయినారు. వారిలో ఎల్లారెడ్డి 11 వ ముద్దాయి.

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్

మృణాళకాంతిబోస్ ప్రకటన

చెన్నపురి, జనవరి 23: అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సమావేశం జయప్రదంగా ముగిసిన మీదట కొత్త అధ్యక్షుడు శ్రీ మృణాళకాంతిబోసుగారు ఒక ప్రకటనచేశారు. స్వరాజ్యానికి ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రమాణం తీసుకున్నదనీ, ఆ భారం నెరవేర్చవలెననీ రాష్ట్ర కార్మిక సంఘసహకారాలను రాష్ట్రీయ కాంగ్రెస్‌లకే వదిలివెయ్యాలనీ చెప్పారు.

కొత్త కార్యవర్గం

అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గసభ్యులుగ ఈ క్రింది 15 గురు ఎన్నుకోబడ్డారు.

శ్రీయుతులు రణదేవ్, కుర్బాన్, పి. ఎస్. వైద్యా, ఆర్. కె. భోగ్లె, బంకిం ముఖర్జీ, రనేన్ సేన్, ఎస్. ఎస్. యూసఫ్, జ్ఞానవికాస్ మిత్రా, కల్యాణసుందరం. వి. వి. గిరి, వి. ఆర్. కాలప్ప, బి. కె. ముఖర్జీ, దినకర్ దేశాయి, కె. ఎస్. జోగ్లేకర్, విశ్వనాథ్ మ్యూజెగారలు.

ప. గోదావరిజిల్లాలో సర్. సి ఆర్. రెడ్డిగారి పర్యటనం

ఏలూరు, జనవరి 17: ఈ జిల్లాలో కాలేజీల స్థాపన విషయంలో ప్రచారము చేయు నిమిత్తం, ఫిబ్రవరి 9 వ తేదీ లగాయతు ఆంధ్రవిశ్వవిద్యాలయాధ్యక్షులు సర్. సి. ఆర్. రెడ్డిగారు పర్యటనము చేయనున్నారుగాన అందు నిమిత్తం తగిన కార్యక్రమము ఏర్పాట్లు గావించు నిమిత్తం నేడిచట ఏలూరు పౌరప్రముఖుల సమావేశం ఒకటి మ్యూనిసిపల్ ఆఫీసు హాల్లో, రా, సా. దామరాజు వెంకట్రావు పంతులుగారి అధ్యక్షతను జరిగింది. సమావేశంలో శ్రీ డి. బ, మోతే గంగరాజు జమీందారుగారు అధ్యక్షులుగాను, శ్రీయుతులు గారపాటి చినకనకయ్య, గ్రంథి వెంకట సుబ్బారావుగార్లు పాల్గొన్నారు. శ్రీ కలగర నాగభూషణం చౌదరిగారు కార్యదర్శిగాను ఇంకనూ జిల్లాయందన్ని తాలూకాలనుండి 30 మంది ప్రముఖులు సభ్యులతోనూ ఆహ్వానసంఘం ఏర్పడినది.

బడేటీ మెమోరియల్ ఫుట్‌బాల్ టూర్నమెంట్సు

ఏలూరు, జనవరి 17: గత 25 దినముల నుండి ఏలూరులో జరుగుచున్న బడేటీ ఫుట్‌బాల్ టూర్నమెంట్సు నిన్నటితో ముగింపబడినవి. టూర్నమెంట్సు ఈ సంవత్సరము మిక్కిలి జయప్రదముగ కొనసాగింపబడెను. సుమారు 50 టీములు పాల్గొనినవి.

హోటేలులో ఫైనల్సుకు వచ్చినవి ఏలూరు ఎథెలిటిక్ అసోసియేషన్, కాకినాడ పెదకాపూటీమ్ వారికి మధ్య నాల్గు దినముల పోటీ జరిగెను. 3 దినములు డ్రాన్ అయినది. నిన్నటిరోజున ఫైనల్సులో ఎథెలిటిక్ అసోసియేషన్ వారు 4-1 గోల్సుతో జయించిరి. ఆటల అనంతరము కె॥ గో॥ జిల్లా లైజికి డిప్యూటీ కలెక్టరు మహమ్మద్ అదోనీ సాహెబుగారు, చివరి పోటీలో పాల్గొన్న టీములకు రెండింటికినీ, షీల్డు, యితర బహుమతులు పంచిపెట్టిరి. శ్రీ ఎం. ఐ పాపాసాహెబుగారు, ఏలూరు టీములో అద్భుత రక్షణ కన్పర్చిన అబ్దుల్ కరీంకు ప్రత్యేకంగా ఒక పెడలు బహూకరించారు.

నెల్లూరు, బెజవాడ, పట్టణాలకు లీగు నాయకుల రాక

అఖిలభారత ముస్లిం లీగు నాయకులు నవాబు జాదా లియాఖత్ అలీఖాన్ సాహెబ్, నవాబ్ సిద్దిక్ అలీఖాన్ సాహెబ్, హాజి సత్తార్ సేట్ సాహెబ్‌గార్లు ఈ నెల 29 తేదీ సాయంత్రం నెల్లూరులోను 30 తేదీ సాయంత్రం బెజవాడలోను బహిరంగసభలలో ఉపన్యసించెదరు. వారికి ఘనమయిన స్వాగతములిచ్చుటకు నెల్లూరు, బెజవాడ పట్టణములలో ఏర్పాట్లు జరుగుచున్నవి. ఆంధ్రజిల్లాలలోని మహమ్మదీయ సోదరులందరూ ఈ సభలకు హాజరయి ముస్లిం లీగునందు తమకున్న విశ్వాసమును ప్రకటింపగోరుతున్నారు, అని కృష్ణాజిల్లా ముస్లింలీగు సహాయకార్యదర్శి డా॥ యం. ఏ. ఖాన్‌గారు తెలుపుతున్నారు.

హోసపేట, జనవరి 21: స్థానిక చక్కెర ఫ్యాక్టరీకి చుట్టుపట్ల 5, 6 మైళ్ల దూరమునందలి చెఱుకుపంట నంతయును చక్కెర ఫ్యాక్టరీకే యిచ్చవలయు ననియును, బెల్లమును తయారు చేయరాదనియును ప్రభుత్వమువారు ఉత్తరువులు గావించి యుండిరి. కాలఘట్టి మఱియు ధణాపురము ఈమధ్యగాణి ప్రదేశమునుండి, రహదారి సౌకర్యములు లేకపోవుటచే వీనిని ఈ ఉత్తరువులుండి మినహాయించవలయునని రైతులు గత రెండు నెలలుగా ప్రభుత్వమువారికి పలువిధములుగా మొఱపెట్టుకొన్న ఫలితముగా నిన్నటిరోజున ప్రభుత్వమువారినుండి అట్టి మినహాయింపు ఉత్తరువులు వచ్చినవి. (స్వ. వి.)

నాయకత్రయ సమావేశము

ప్లీయారాజు ఆహ్వానము

లాహోరు, జనవరి 23: నాయకత్రయము రాబోవు తమ సమావేశములు ఇరాను లో జరుపవలెనని నిశ్చయించుకొనెడి వారిని తన అతిథులుగా సంతోషపూర్వకముగా సత్కరింతునని సా (ఇరానురాజు) తన విదేశాంగమంత్రిద్వారా బ్రిటిషు, సోవియటు, అమెరికను రాయబారులకు తెలియబరిచి యున్నాడు. టెహరాన్ సమీపమున, సాదాబాద్‌లో నున్న తన యేండు శాల నివాసముతో సహా ఇరాను నందలి రాజభవనముల నన్నిటిని ఈ ముగ్గురు నాయకుల ఉపయోగార్థ మొసంగబడునని ఆయన తెలిపియున్నాడు

మధ్యప్రాచ్యవ్యవహారాలు మంత్రిని నియమించు ఉద్దేశము రష్యాకు లేదు

కెయిరో, జనవరి 23: సోవియటు రాయబారి నేడు ఈజిప్టు ప్రధాని అహమ్మద్ మెహర్ పాషాగారిని దర్శించి మధ్యప్రాచ్యవ్యవహారములకు సోవియటువారొక మంత్రిని నియమింప దలచుచున్నారన వార్త నిజము కాదని తెలిపెను. సూయెజ్ కెనాలు కంపెనీలో రష్యావారు చాలవాటాలు కొనిరను వార్తగూడ అబద్ధమని ఆయన చెప్పెను.

ఇండియాకు పార్లమెంటరీ రాయబార వర్గము

సర్ సప్రూ అనుకూల్యము

లండన్, జనవరి 23: పార్లమెంటు సందలి అన్ని పక్షముల వారితోకూడిన రాయబారవర్గము నొకదానిని భారతదేశము పంపునూచన తనకు పరమ సమ్మతమని తెలియజేయుచు సర్ తేజ బహదూర్ సప్రూగారు ఆంగ్లదేశమున కొకవిజ్ఞాపన పంపిరి. ఈ కేబిలువార్తను భారత కాంగ్రెస్‌వాదుల సంఘాధ్యక్షులగు పి. బి. సీలుగారు నేటి మధ్యాహ్నము కామన్సు సభకు తెలిపి, ఈ సూచన విషయమై చాలామంది సభ్యులతో చర్చించెను.

ఐరోపాదేశముల ఆర్థిక పరిశీలన

న్యా॥ సామ్‌రోసెన్‌మాన్ నియామకము

వాషింగ్టన్, జనవరి 23: ఇంగ్లండు, ఫ్రాన్సు, బెల్జియము, హాలెండు దేశముల ఆర్థిక పరిస్థితులను పరిశీలించుటకై ప్రెసిడెంటు రూజవెల్టు న్యా॥ సామ్‌రోసెన్‌మాన్‌గారిని నియమించియున్నాడు. ఈ పరిశీలన ముఖ్యముగా నిర్వంధపమైన ప్రాంతములయందలి సాధారణ పౌరుల అవసరములకు సంబంధించి యుండును.

ఫ్రాన్సులో కార్మికుల నిర్బంధసేవ

ప్యారిస్, జనవరి 23: యుద్ధసమయములో కార్మికులచేత నిర్బంధంగా పనులు చేయించెదరని ఫ్రెంచి కార్మికశాఖమంత్రి ప్రకటించుచున్నాడు.

మహాత్మునితో ఘోష సంభాషణలు

వార్ధాగంజి, జనవరి 23: డా॥ ప్రఫుల్ల చంద్రఘోషుగారు నేడు గాంధిమహాత్మునితో సంభాషించిరి. రాజకీయ పరిస్థితుల విషయమై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుల అభిప్రాయములను ఆయన మహాత్ముని కొకకపరిచెనని తెలియుచున్నది. (అ. ప్రె)

ప్రాతిపదిక విద్యావిధానము

బీహారు ప్రభుత్వకృషికి మహాత్ముని ప్రశంస

పాట్నా, జనవరి 23: బీహారులో, బీహారు ప్రభుత్వమువారు ప్రాతిపదిక విద్యావిధానమును అమలుచేసిన విధము మహాత్మునియొక్కయు, వార్ధా ప్రాతిపదిక విద్యాసభవారియొక్కయు ప్రశంసకు పాత్రమయ్యెనని సభకు హాజరైవచ్చిన ఆచార్య బదరీనాథవర్మగారు చెప్పిరి. హిందూస్థానీ తాలీమ్‌సంఘమువారు నిర్ణయించిన పాఠ్యక్రమమును ప్రత్యేకముగా అమలు చేసినవారు ఒక్క బీహారు ప్రభుత్వమువారు మాత్రమే యని సభివారభిప్రాయపడినట్లు ఆయన వెల్లడించెను. (అ. ప్రె)

శ్రీ విశ్వనాథదాస్‌గారు

కటకము, జనవరి 23: ఇటీవల చెరసాలనుండి విడుదలకొనబడిన ఒరిస్సా మాజీ ప్రధాని శ్రీ విశ్వనాథదాసుగారు నేడిచ

కృష్ణాజిల్లా రైతుసంఘం కార్యవర్గ సమావేశం

బెజవాడ, జనవరి 21: కృష్ణా జిల్లా రైతుసంఘ కార్యదర్శి కాట్రగడ్డ రాజగోపాలరావుగారు ఇలా వ్రాస్తున్నారు:

"కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 31 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు బెజవాడలోని సంఘకార్యస్థానంలో జరుగుతుంది. సత్యత్వము, తాలూకా రైతుమహాసభలు, జిల్లా జనరల్ బాడీ సభ్యుల ఎన్నికలకు తేదీలు నిర్ణయించుట, ధాన్యం ధరలు, సరఫరా మొదలైన విషయాలు, కష్టపెట్టుల్లు, ఎరువులు, ఇనుముసప్లయి, జమీందారీ చెరువులు, డెల్టాలోని కాలవ మరమ్మతులు, ముగ్గు సౌకర్యాలు మొదలైన అంశాలను గురించి యీ సమావేశంలో చర్చించడమవుతుంది."

నెల్లూరుజిల్లా రైతుసంఘం

నెల్లూరు, జనవరి 20: మొన్న 18 వ తేదీన రైతుసంఘ కార్యవర్గ సమావేశం శ్రీ దువ్వూరి బలరామ రెడ్డిగారి అధ్యక్షతన సంఘ కార్యాలయంలో జరిగినది. ఈ దిగువ తీర్మానములు చేయనైనవి.

జిల్లా వార్షిక రైతుమహాసభను జరుపుటకు ఆత్మకూరు తాలూకా రైతుసంఘ ఆహ్వానాన్ని అంగీకరించడమైనది. చిమూరు, అష్టి పోదరులపై విధించిన ఉరిశిక్షను రద్దుపర్చవలసినదిగా భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

వి॥ గో॥ రైతు మహాసభ

పాలకొల్లు, జనవరి 18: పశ్చిమ గోదావరి జిల్లా రైతుమహాసభ మార్చి ఆఖరు వారంలో జిన్నూరులో జరుగుతుంది. మహాసభ ఆహ్వానసంఘ వారు విరాళాలు వసూలు చేస్తున్నారు. ఈ మహాసభ నిర్వహణకు పోడూరు రైతులు 100 బస్తాలు ధాన్యం వాగ్దానం చేశారు.

సంకీర్తన సప్తాహం

పాంచాలవరం, జనవరి 21: తెనాలి తాలూకా పాంచాలవరగ్రామంలో భక్త సమితి తరఫున శ్రీరామ సంకీర్తన సప్తాహము ఈ నెల 21 తారీఖునుంచి 27 తారీఖు వరకు జరుగబోతున్నది. దాదాపు రూ 500 దాకా వస్తు, ధన, ధాన్య రూపేణ వసూలైంది.

శ్రీ సుందరరామ శాస్త్రిగారు

తాంబరం విద్యార్థుల సత్కారం

చెన్నపురి, జనవరి 23: "శబ్ద ప్రయోగంచే గాక, చెప్పే పద్ధతిచే కవిత్వ రాణిస్తుంది. ఎంత పనికిమాలిన శబ్దమైనా కవిచాతుర్యం వల్ల సుందరతరమౌతుంది. ఎంత విలువగల వస్త్రమైనా కాలానుగుణ్యంగా ధరించే నైపుణ్యం తెలియకపోతే ఎల్లా శోభించదో, ఎంతగొప్ప శబ్దమైనా ప్రయోగరహస్యం తెలియకపోతే అంతే. కవి ఎంత సులభ సుందరంగా, శుద్ధంగా కవిత్వం చెపితే, వానికంత సాహిత్యం ఉన్నదనీ, భావాలు ఎంత సున్నితంగా వర్ణిస్తే వానిహృదయం అంత పరిపక్వమైందనీ గ్రహించాలి" అని శ్రీ మాధవపెద్ది బుచ్చి సుందరరామ శాస్త్రిగారు నిన్నసాయంత్రం తాంబరం క్రైస్తవ కళాశాల ఆంధ్ర భాషాభిరంజనీ సమాజంవారు చేసిన సత్కారసందర్భంలో చెప్పారు. కళాశాల ఉపాధ్యాయులు శ్రీ యదునాథరావుగారు అధ్యక్షతన వహించారు. శ్రీ జి. శ్రీరాములుగారు స్వాగత వచనాలు చెప్పారు. శ్రీ జి. జగత్పతి గారు సమాజం తరఫున శాస్త్రిగారిని యథోచితంగా సత్కరించారు. శ్రీ శాస్త్రిగారు ఉమరుఖయ్యాం, పంచవటి, చాటువులు మున్నగు తమ రచనలను, తమ సహాధ్యాయులు శతావధానులు శ్రీ వేలూరి శివరామ శాస్త్రిగారి రచనలను, తమ గురువులు శ్రీ తిరుపతి వెంకటశాస్త్రిగారల రచనలను హృద్యంగా పదివి వినిపించారు. శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారి అభినందనాలతో సభ ముగిసింది.

ఉద్యోగ వార్తలు

జె. హెచ్. గార్మెన్ ఐ. ఎం. ఎస్ గారు డా॥ ఆర్. ఎ. మాథ్యూస్ గారిస్థానే ఆరోగ్యశాఖా డైరెక్టరుగా ఆర్డరు చేస్తారు.

ప్రయివేటుకార్లకు పెట్రోలు కూపన్లు

ఏప్రిల్ నెలాఖరుతో అంతమయ్యే కాలానికి ప్రయివేటుకార్లకు మోటార్ సైకిళ్లకు బేసిక్ కూపన్లు ట్రాఫిక్ లైసెన్సు డిపార్టుమెంటు డిప్టీపోలీసు కమిషనరు ఆఫీసులో జనవరి 28 వ తేదీనుంచిఇస్తారు.

శ్రీ త్యాగరాజ ఉత్సవాలు

ఆంధ్రా యూనివర్సిటీలో సంగీత కళాశాల ఉండాలి

బందరు, జనవరి 20: ఈ పట్టణములో శ్రీ త్యాగరాజు ఉత్సవాలు ఈ నెల 3 వ తేదీనుంచి 18 వ తేదీవరకూ అతివైభవముగా జరిగినవి. పదకొండు రోజులలోనూ 9 హరికథలు, 14 గాన సభలు 5 నాగస్వరసభలు వాయులీన సోలోపాట కచ్చేరీలు 3 న్నూ వీణకచ్చేరి ఒకటినీ జరిగినవి. ఈ ఉత్సవాలలో బందరులో ఉన్న అయిదు పరంపరల సంగీతవిద్వాంసులున్నూ హరికథలబాపతు 4 పరంపరల వారున్నూ ఏకీభవించి పాల్గొన్నారు. దక్షిణాదికి సంగీతములో తిరుగయ్యారు యెటువంటిదో తెలుగు దేశానికి బందరు పట్టణము అటువంటిది అని రుజువు చేసినారు. వచ్చే సంవత్సరానికి శ్రీ త్యాగరాజ మందిరము బందరులో కట్టించవలెనని పెద్దలు నిశ్చయించినారు. ఆంధ్రా యూనివర్సిటీవారు సంగీత కళాశాలను నెలకొల్పవలెనని తీర్మానించినారు. వాల్తేరులో ఆంధ్రులకు ప్రత్యేకము రేడియో స్టేషను పెట్టేవరకున్నూ అరవ వారితో పాటు తెలుగుసంగీత పాటకులకున్నూ మదరాసు రేడియో స్టేషనులో స్థానము ఈయవలెననిన్నీ తీర్మానించినారు

శ్రీ త్యాగరాజు నిర్యాణ దినమునే శ్రీ అదిభట్ల నారాయణదాసుగారు పద్యము పదించినారు. కొబట్టి ప్రతి ఏటా త్యాగరాజ ఉత్సవాలలో జరిగే పాటకచ్చేరీలతో పాటు హరికథా కాలక్షేపములున్నూ ఆంధ్రు లందరూ ఏర్పాటు చేయవలెనని ఉద్బోధించినారు.

బీదలకు అన్నదానం

తాజమండ్రి, జనవరి 19: స్థానిక స్టేషనరీవర్తక ప్రముఖులు ఆకుల సత్యనారాయణమూర్తిగారు సంక్రాంతి శుభసమయాన కొన్ని వందల మంది బీద ప్రజలకు అన్నదానం, వస్త్రదానం చేశారు. త్యాగరాయ గానసభల సందర్భములో కూడా దాదాపు 1000 మందికి బీదవారికి అన్నదానం చేయడమైనది.

"చిమూర్ ఖైదీల ఉరిశిక్ష రద్దు కావాలి"

ఆచంట, జనవరి 19: ఈ పట్టణ చినపేటలో వ్యవసాయ కూలీలు నెక్కంటి నరసింహరావుగారినీ, నెక్కలపూడి రామారావుగార్లను సన్మానించడానికి సభ జరిపారు. నరసింహరావుగారు జిల్లావ్యవసాయ కూలీల సంఘానికి మాజీ కార్యదర్శి. వీరు ఇటీవలనే జైలులనుండి విడుదలైనారు. చీమూరు, అష్టిఖైదీల ఉరిశిక్ష రద్దు కావాలనీ, బంజరు భూములను భూములు లేని రైతులకు ఇప్పించాలనీ సభలో తీర్మానించారు.

సర్ విజయాగారియారోగ్యము

ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ గా. హరిసర్వోత్తమరావుగారు 19-1-45 వ తేదీతో ఇట్లు వ్రాయుచున్నారు:— నేను శ్రీ విజయాగారిని ఇప్పుడే కలకత్తాలో రోగపీడితావస్థలో చూచితిని. డాక్టర్లు దేవహాము వ్యాయాలు నలినీరంజన్ సేన్‌గుప్తాగార్ల చికిత్స పుణ్యముతో చాలా తాము బాగుపడినట్లు వారు చెప్పిరి.

అయినా ఇంకా నెల దినములు అలబడి కదలిక పూర్తిగా లేని ప్రశాంత వాతావరణంలో ఉండి తీరవలెనని డాక్టరుల ఆజ్ఞ కొబట్టి మిత్రులు వారికి వ్రాయుటగాని వారిని చూడగోరుటగాని అంతవరకు మానుకొనదగును. వీరు, ముఖ్యముగా ఆంధ్రులు, త్వరగా సర్ విజయాగారికి ఆరోగ్యము సమకూరుటకు దైవమును ప్రార్థింతురుగాక.

నవరణ

ఈనెల 10 వ తేదీన నూజివీడులో జరిగిన పశ్చిమకృష్ణాజిల్లా ఆంధ్రమహాసభనుగూర్చి ఆంధ్రపత్రికలో ప్రకటింపబడిన వార్తలయందు, మహాసభకు దయచేసినవారిలో శ్రీ ఎలమర్రు రాజకుమారులను కలరని ప్రచురింపబడినది. కాని శ్రీ ఎలమర్రు రాజకుమారులు మహాసభకు దయచేసియుండలేదు. దయచేసిన వారు శ్రీ ఉయ్యూరు రాజకుమారు లనుటకుబదులు శ్రీ ఎలమర్రు రాజకుమారులని ప్రకటింపబడింది.

కీ॥ శే॥ ఇనటూరి వియ్యన్న పంతులు

బెజవాడ, జనవరి 21: బెజవాడలో సంపన్న గృహస్తులును, నాట్యకళాభిమానులును అగు శ్రీ ఇనటూరి వియ్యన్న పంతులుగారు వారి ఎనుబది నాల్గవ ఏట బెజవాడలో వారి స్వగృహమందు లింగైక్యముపొందిరని వ్రాయుటకు విచారము గలుగుచున్నది. వీరు సివిల్‌కోర్టులందు వుద్యోగముచేసిరి. నాటకములందు బహుని పుణతతో నటనాకౌశలము చూపిరని చెప్పుదురు.

వీరబల్లె హింసనేరము

పన్నెండేళ్ల బాలికసాక్ష్యం

కడప, జనవరి 21: ఈ నేరములో విచారణ మళ్లీ ఈ రోజున ఆరంభము అయింది.

వీరబల్లె పోలీసు స్టేషనులో పనిచేసిన సబ్ ఇన్‌స్పెక్టరు ఇమాం సాహెబున్నూ ఇంకా ఆరుగురు కాన్‌స్టేబుళ్లున్నూ ఈ నేరము చేసినారని ఛార్జీ పెట్టడము అయినది. ఈ నేరము విశదములు ఇదివరకే ఈ పత్రికలో ప్రకటించడమున్నూ అయింది.

ఖానీ బీ అనే పన్నెండు ఏండ్ల ఆడపిల్ల ప్రాసిక్యూషను తరఫున మూడోసాక్షి. ఆ అమ్మాయి ఈ విధముగా చెప్పింది.

"ముద్దాయిలు అందరూ మా అమ్మను ఇంట్లోనుంచి లాగినారు. పిచ్చన్న (రెండు ముద్దాయి) మా అమ్మచెయ్యి పట్టుకొన్నాడు. సబ్ ఇన్‌స్పెక్టరు చేతులకు బేడీలు వేసినాడు. ముద్దాయిలు అందరూ కాళ్లతోతన్నినారు. కర్రలతో కొట్టినారు. పిల్లలము అందరమూ మా అమ్మవెంట బయలు దేరినాము. మేము కోనుటివానిచేను దగ్గరకు పోయేటప్పటికి మానాయనవచ్చి మమ్మలను కలసుకొన్నాడు. "మీకు కావలసింది నేను కదా, నా భార్యను ఎందుకు తీసుకొనిపోతూఉన్నార"ని అడిగినాడు. సబ్ ఇన్‌స్పెక్టరుగారు తిట్టి మా నాయన చేతులకు బేడీలు వేయమన్నాడు వెంటనే తక్కిన ముద్దాయిలు మా నాయనకు బేడీలు వేసినారు. బేడీలు వేసిన తరువాత మా తండ్రి మా ఇంటితట్టు తిరిగి కొన్ని అడుగులు ముందుకు వేసినాడు. అప్పుడు నా తండ్రివైపు ముద్దాయిలు రాళ్లు రువ్వినారు. ఒక రాయి తలకు తగిలింది. తరువాత కర్రలతో కొట్టినారు. వెంటనే అతడు తెలివితప్పి కింద పడిపోయినాడు. ఆ తర్వాత ముద్దాయిలు కర్రతో మోసుకొనిపోయి కాలవ దగ్గిర నెత్తురుమరకలు కడిగినారు. నెత్తురు మరకలతో ఉన్న నాతండ్రి పంచను ఆవంకలో ఉతికినారు. దాన్ని మా అమ్మ నెత్తిమీద వేసినారు. బచ్చుపల్లె వరకూ నా తండ్రిని బిత్తలతో ముద్దాయిలు తీసుకొనిపోయినారు. గాయము నుంచి ఇంకా నెత్తురుకారుతూఉంటే ఆ నెత్తురు తుడిచి ఒక గుడ్డనుకాల్చి మసిచేసి గాయానికి పెట్టినారు. వీరబల్లెకు తీసుకొనిపోయిన తరువాత పోలీసుస్టేషన్‌లో నా తల్లినీ తండ్రినీ ప్రత్యేకము గదులలో ఉంచినారు. చిన్నబిడ్డమాత్రము మాఅమ్మ దగ్గిరనే ఉంది. మమ్మలందరనూ పోలీసువాయ కొట్టి తరిమివేసినారు మేము అందరమూ నేరుగా వీరబల్లెనుంచి రాయచోటికి పోయినాము. సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారికి రిపోర్టు చేయడానికి మేము పోయినాము. అప్పుడయానికి మేము రాయచోటి చేరినాము. పోలీస్ ఇన్‌స్పెక్టరుగారి ఇంటికి నేనూ నా తమ్ముడూ పోయినాము. నా తమ్ముడు జరిగినదంతా చెప్పినాడు. సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు నా తండ్రినీ నా తల్లినీ పిలిపించి విచారిస్తాము అని చెప్పినారు. మర్నాడు అన్నయితినే సమయానికి నాతల్లిని చూసినాను. అప్పుడు నాతమ్ముడువచ్చి డిప్యూటీ కలెక్టరుగారు వచ్చినారని చెపితే మా అమ్మ నేనూ ఆ దొరగారిదగ్గరకుపోయి చెప్పుకొన్నాము. ఆ దొరగారు మరుసటిరోజు మానాయనను విచారించిన తరువాత నన్ను విచారించినారు."

క్రాస్ పరీక్షలో ప్రశ్నలకు ఖాసింబీ ఇచ్చిన జవాబులు: "దొర (డిప్యూటి కలెక్టరు) యెదుట నిజమే చెప్పినాను. నాతండ్రిని కొట్టినట్టు చెప్పినాను. రాయచోటిలో సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారితో చెప్పుకోడానికి మా అంతట మేమే పోయినాము అని చెప్పినాను."

కొన్ని ప్రశ్నలకు "తెలియదు" అని "పెద్దజాలను" అని చెప్పినందున మేజస్ట్రేటువారు రికార్డుచేసి ఆపిల్ల సాక్ష్యము పూర్తిచేసినారు.

ఈనేరము వాయిదా మళ్లీ ఈనెల 28 తేది.

బెజవాడ లబ్బిపేట యువకుల ఆటల పోటీలు

బెజవాడ, జనవరి 21. సంక్రాంతి పండగకు బెజవాడలబ్బిపేటలో యువకుల ఆటల పోటీలు జరిగినవి, 13, 14, 15 తేదీలలో చెడుగుడు, సైకిల్ స్లో-పాస్టుపోటీ ఈత, పరుగు, లాంగ్ జంప్, మొదలయిన ఆటలలో లబ్బిపేట యువజనసంఘము వారు నూటయాభైరూపాయల పాల్గొన్నారు. 16 వ తేదీన తమ్మవపోతరాజుగారి అధ్యక్షతను బహిరంగసభజరిగింది. ఆటల పోటీలలో గెల్చినవారికి మల్లికార్జున రెడ్డిగారు బహుమతులు ఇచ్చినారు.

కీ॥ శే॥ బండారు అప్పలస్వామిగారు

రాజమహేంద్రవరము, జనవరి 19: వెలమసంఘ ప్రముఖులు శ్రీ బండారు అప్పలస్వామిగారు జనవరి 13 వ తేదీన అతిమాత్రి వ్యాధివలన విశాఖపట్టణములో చనిపోయిరి. వీరు అనేక సంవత్సరములు రాజమండ్రి మునిసిపల్ సంఘ సభ్యులుగా నుండిరి. ఒకటరము వైస్ ఛేర్మన్‌గా నుండిరి. చనిపోవునప్పటికి వారివయస్సు 50 సంవత్సరములు. (స్వ. వి.)

సంపాదకలేఖలు:

బస్సు రేట్లు

మోటారు బస్సురేట్లను ప్రభుత్వము వారు మైలునకు 0-0-6 వంతున నిర్ణయించినటు తెలియుచున్నది. కాని మా బళ్లారి జిల్లాయందు గల మోటారుబస్సులలో రేట్లను తెలియజేయు బోర్డు ఒకటి తగిలి చబడి వున్నది. అందులో ఇటుల వున్నది. దీని ప్రకారము మొదటి పదిమైళ్లకు 0-1-0 వంతునను, రెండవ పదిమైళ్లకు మొదటినుండి 0-0-9 వంతునను, 20 మైళ్లకు మించిన ఎడల మొదటినుండి మైలునకు 0-0 6 వంతునను చార్జి చేయవలెనని అర్థమగుచున్నది. కాని బస్సు యజమానులు మొదటి 10 మైళ్లకు 0-1-0 వంతునను, రెండవ పదిమైళ్లకు 11 వ మైలునుండి 0-0-9 వంతునను, తరువాత ప్రయాణమునకు 21 వ మైలునుండి 0-0-6 ప్రకారమును చార్జీని వసూల్ చేయుచున్నారు ఈ విషయమును గురించి రోడ్డు ట్రాఫిక్ బోర్డువారు గమనించవలయునని ప్రార్థించుచున్నాను.

వేది శ్రీరాములు,

* * *

రహదారి సౌకర్యాలు

ఆర్యా, తెనాలి తాలూకాలో చావలి, పెరవలి, పెరవలిపాలెం ఈ మూడూ దాదాపు 12 వేల జనాభాగల్గి, 10 వేల ఎకరాల సుక్షేత్రమైన మాగాని సాగు చేసే గ్రామాలు. ఈ మూడు గ్రామాలు తెనాలి తాలూకాలో గుంటూరు జిల్లా బోర్డు మెటలురోడ్లకు 2 మైళ్లు, మూడు మైళ్ల దూరంలో మాత్రమే ఉన్నాయి.

రేపల్లెనుండి తెనాలికి పోయే రోడ్డు మార్గం ఈ గ్రామాలనుండే పోతుంది. ఆరోడ్డు మెటల్ వేయక మట్టితోనే ఉండటంవల్ల వర్షాకాలం అంతా దాదాపు 6 నెలలపైగా నిరుపయోగంగా ఉంటున్నది. దాదాపు 100 వేల బస్తాల ధాన్యం బయట ఉన్న ఫ్యాక్టరీలకు పంపుకోవలసిన అవసరమున్న ఈగ్రామాలకు మెటల్ రోడ్డు సౌకర్యం లేకపోవటం శోచనీయం. ప్రభుత్వం వారు, జిల్లాబోర్డువారు ఇంతవరకు యీ గ్రామాలనుగూర్చి అవసరమైన శ్రద్ధ వహించినట్లు తోచదు.

ఆహారపదార్థాలు విరివిగా బయటి ప్రాంతాలకు సరకాలంలో రవాణా కావలసిన యీ రోజులలో సైతం ఈ పెద్దగ్రామాలనుండి ధాన్యం బయటికి పోవటానికి సౌకర్యాలు లేవు. వర్షం కురిస్తే బస్తా ధాన్యమైనా బయటికి పోవీలేదు. గ్రెయిన్ పర్చేజింగు డిపార్టుమెంటువారు యెంత శ్రమపడి రిక్విజన్ చేసినప్పటికీ, వర్షాలు వస్తే బయటికి గింజపోవటానికి వీలుపడడం లేదు. ఆ గ్రామాల రైతులు రహదారి సౌకర్యంలేక అవస్థపడుతున్నారు. ప్రభుత్వంవారు, జిల్లాబోర్డువారు ఆ గ్రామాలను జిల్లాబోర్డు మెటల్ రోడ్లతో, మెటల్ వేసి కలిపించుకోరుచున్నాను.

కంఠంనేని కోటేశ్వరావు, బి.ఎస్‌సి.
గుంటూరు జిల్లా రైతుసంఘ సభ్యుడు.

కుద్దారోడ్డు ఆంధ్రులు

కుద్దారోడ్డు, జనవరి 20: బెంగాల్ నాగపూరు రైల్వే లైనులో ఉన్న కుద్దారోడ్డు అనే రైల్వుస్టేషన్ ప్రాంతములో 2500 మందికి పయిన ఆంధ్రులుఉన్నారు. వీరంతా రైల్వేలో ఉద్యోగాలు చేస్తూ జీవనము చేస్తున్నారు. ఇక్కడ వైద్యాలయం అయితే ఒకటిఉంది. కాని అక్కడ పనిచేసే వైద్యుడు తెలుగురానివాడు. అందువల్ల ముఖ్యంగా స్త్రీలూ పిల్లలూ చాలా ఇబ్బంది పడుతూఉన్నారు. రైల్వే కంపెనీవారు యిక్కడి ఆంధ్రుల విద్యా విషయంలోకాని వైద్యసహాయం విషయంలో కానీ ఏమీ శ్రద్ధ తీసుకోవడము లేదు. ఇందుకు స్థానిక ఆంధ్ర సంఘాలు వారు పూనుకోవలెను అని బి. సదానంద మూర్తిగారు వ్రాస్తున్నారు.

అనంతపురంజిల్లాలో గుడ్డలకు ఇబ్బంది!

దత్తమండలములో అనంతపురంజిల్లా కడు బీదజిల్లా. ఈ జిల్లాప్రజలు నిరంతరం క్షామమునకు గురిఅవుతూ ఇప్పుడిప్పుడే కొంత కుదుటబడినారు. కాని, ప్రస్తుతం గుడ్డలకొఱకు విపరీతమైన ఇబ్బందిపాలవుతున్నారు. ఈజిల్లాకు గత ఆగస్టుమాసము నుండి బొంబాయి ప్రాంతాల పరుకు దిసుమతిలేదు. త్వరితముగా టెక్స్టయిలు డిపార్టుమెంటువారు, దిగుమతి సౌకర్యం యిప్పించి మా జిల్లాప్రజలకు తోడ్పడెదరని ప్రార్థన.

వానపాముల

కృష్ణాజిల్లా, వానపాములలో ప్రొఫెసరు డి. రాజగోపాల్‌గారు నడుపుతున్న వ్యాయామ కళాశాలను 17 వ తేదీ ఉదయము గుడివాడ మేజిస్ట్రేటుగారు, రివిన్యూ ఇన్‌స్పెక్టరుగారు వచ్చి చూశారు. కళాశాలకు కావలసిన గోధుమలను, కిరసనాయిలును ఇప్పిస్తానని మేజిస్ట్రేటుగారన్నారు.

కురుపులకు నిరపాయమైన చికిత్స

యంత్రముచేత అతిమృదుత్వగా చేయబడినది.



నిరపాయముగా వుండుటకై స్టెరిలైజు చేయబడినది.

పురాతన పద్ధతియైన వేపినీళ్లకాపు కురుపులను అతి శీఘ్రంగా చితుకునట్లు చేస్తుంది. పుండుకు నీళ్లలో ముంచి, నీటిని గట్టిగా పిండివేసిన స్టెరిలైజు చేసిన కాటను వూలుతో కాపుకాదాలి. వాటర్‌ప్రూఫ్ గుడ్డతో కాటన్ వూలును చేర్చి పైనవుంచినయెడల ఆ వెచ్చదనము ఎక్కువసేపు వుంటుంది. కురుపు చితుకునప్పుడు ఆ రసి ఇతర చోట్ల అంటకుండా జాగ్రత్తగావుండాలి. వెచ్చని క్రిమిఘ్నౌషధములోముంచిన కాటన్ వూలుతో ఆ పుండును రెండువైపులనుంచి పుష్కలముగా తుడిచివేయాలి.

ఐటావ్ కాటన్ వూలు వ్యాధి ఇతరచోట్ల అంటకుండా చేయుటకై స్టెరిలైజు చేయబడినది. వాపు ప్రదేశమును కట్టు కట్టునపుడు ఏవిధమైన బాధ కలుగకుండా అది అతిమృదువుగా వుంటుంది.

SUN BRAND

ఐటావ్

ఎ జ్జార్బెంటు కాటన్ వూలు.

సూర్యుడు మార్కు — సర్జరీ నియామకములు. భారతదేశమునందు అంతటను అనుభవమున్న సర్జనులు ఐటావ్ వూలునే కోరతారు — సింహము మార్కు

ఐటావ్ మెర్సెర్ స్పిన్నింగ్ & వీవింగు కంపెని లిమిటెడ్, బైకుల్లా, బొంబాయి.

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వక్కసంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఎదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలోఅభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తివలని సుఖము, ఎవరితోనైనా స్త్రీప్రత్యేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవళంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వక సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలననే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jullunder City.

దూరదృష్టి గల మనుష్యుడు

యథార్థపరిస్థితులను యెదుర్కొనటానికి నిశ్చయించుకొన్నవారిలో యీయన ఒకరు. ఎప్పుడో యేదో వచ్చిపడుతుందని ఆయన ఎదురు చూడడంలేదు. ఒకపద్ధతి నిర్ణయించుకొని దానిని అమలులో పెడుతున్నాడు. అతని మొదటిశ్రద్ధ కుటుంబం. కాబట్టి అతనిస్కీములో మొట్టమొదటిమెట్టు అతని కుటుంబానికీ, అతనికీ, అవాంతరపరిస్థితుల్లో, జీవనోపాధికి మంచి కట్టుదిట్టం చేసికొనడం. అయితే, అతనిప్లానులను మాప్లానులతో సరిపోల్చాడు. అతడు ఒకపద్ధతిలో భీమాచేశాడు. అది మా యిద్దరిప్లానులకు సరిపోయినది.

నేషనల్

ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

అగ్ని, ప్రమాదములు, మోటార్, నౌకా, తదితర సాధారణ భీమాలకు

నేషనల్ ఫైర్ అండ్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా.
మద్రాసు బ్రాంచి.—నేషనల్ యిన్సూరెన్సు బిల్డింగు,
362, పాతచైనాబజార్ రోడ్, యెస్‌ప్లనేడ్.
సబ్ ఆఫీసులు—బెంగుళూరు — మధుర.

ఈ యువకుడెవరు?

ఇతడు సాధారణ యువకుడుగా కనిపిస్తాడు. అవును, అతడంతే. కాని, అతనికి దూరదృష్టివుంది. అతను తన ఇంటర్-సైన్స్ సర్టిఫికేటును చేతపుచ్చుకున్నాడు.—ఇది, అతని సౌభాగ్యానికి, విజయానికి, భావిభాగ్యానికి పట్టుకొమ్మ. అతని భవిష్యత్తు నిర్ణయమయింది—అతనికి విద్యవుంది, త్వరలో శిక్షణపొందుతాడు. ఇండియన్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఎంజినీర్లలో అతను ఆర్మమెంటు ఆర్టిఫైసర్ కాబోతున్నాడు.

ఐ. ఇ. ఎమ్. ఇ. లో ఆర్మమెంటు ఆర్టిఫైసర్ వుద్యోగాలు ఇంకా కాళీ వున్నాయి. ఇంతకుముందు అనుభవం లేనప్పటికీ టెక్నికల్ డిగ్రీలుగాని, ఇంటర్-సైన్స్ డిగ్రీలుగాని వున్న యువకులు ఇందులో చేరి, ప్రత్యేకశిక్షణగల ఉపాధ్యాయులదగ్గర నైపుణ్యంగల వృత్తిని నేర్చుకోవచ్చు. మెట్రిక్యులేషను ప్యాసయి, ఎంజినీరింగు అనుభవంవున్న బాలురుకూడా చేరవచ్చు. శిక్షణకాలంలో అన్ని అవసరాలను ఉచితంగా యిచ్చి, నెలకు రూ. 70 లు జీతం యిస్తారు. శిక్షణ అనంతరము ఆర్టిఫైసరులకు 'ఆర్మమెంటు ఆర్టిఫైసర్‌గ్రేడ్ III వుద్యోగం నెలకు రూ 140-5-180 లు జీతంతో యివ్వబడుతుంది అయా డిపార్టుమెంటు పరీక్షలు ప్యాసయినవారికి ఆర్మమెంటు ఆర్టిఫైసర్ I వుద్యోగం నెలకు రూ. 235 10-265 లు జీతంతో యివ్వబడుతుంది. అందుకు తగిన విద్యవున్న ఏ యువకునికయినప్పటికీ ఇటు పంటి మంచి జీతాలమీద ఉత్తమశిక్షణ, సౌభాగ్యం పొందే అవకాశం వుంది.

ఆర్మమెంటు ఆర్టిఫైసర్‌ల తరహాలు: ఆర్మమెంటు ఆర్టిఫైసర్‌లు I. II. III గ్రేడులుగా విభజించబడ్డారు. హోదాలో యివి ఎన్జైంలు మేజర్, క్వార్టర్ మాస్టర్ సర్జెంటు, రాయల్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఎంజినీర్స్ స్టాఫ్ సర్జెంటు హోదాలతో సమానమైనవి.

యుద్ధానంతరపు నవీన్యస్తురించిమూడా ఆలోచించు!
సివిల్ పరిశ్రమల విషయంలోనూ భారతదేశం త్వరితగతిని అభివృద్ధి అవుతున్నది. పరిస్థితులు శాంతపడినతరువాత సివిల్ ఉద్యోగాలకు శిక్షణపొందిన నేర్పరులు అవసరం అనేది స్పష్టం. ఐ. ఇ. ఎం. ఇ. ఆర్మమెంటు ఆర్టిఫైసర్లుగాపొందే శిక్షణ, అనుభవం, సివిల్‌పరిశ్రమలలో మంచిజీతాలుగల ఉద్యోగాలు సంపాదించడానికి తగినట్టు చేస్తాయి

ఇండియన్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్లు

ఐ. ఇ. ఎమ్. ఇ. లో ఆర్మమెంటు ఆర్టిఫైసరులుగా చేరడం గురించి మీకు సమీపంలోవున్న రిక్రూటింగు ఆఫీసులో మిగతా వివరాలు తెలుసుకోండి.

TG AAA 1137

ఉచితము

1945 డయరీ క్యాలెండరు

మా మెట్రో న్యూగోల్డు అభరణాలను ప్రజలలో వ్యాప్తిపరచుటకుగాను, 1945 సం॥ రము డయరీ క్యాలెండరు ఉచితంగా యివ్వటానికి సిద్ధపడినాము. ఆభరణాల శాంపిల్సుకు, డయరీ క్యాలెండర్లకు వేడే వ్రాయుడు.

NEW GOLD SUPPLY CO
Halka No. 22 (A P.) Amritsar (Pb)

శ్రీ మహాలక్ష్మి డైమండ్ వర్క్స్
బిన్నెస్ వజ్రములు
ఉన్నతమైన తయారింపు
యిన్ వెంబర్స్:
చెన్ని రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి

స్టాకిస్టులు:—ఆనందాఫార్మసీ, బందరు.
రాపూస్ మెడికల్‌స్టోర్సు, ఏలూరు.

సాటిలేని
బిళ్లలు చేయు మెషిను

3/16", 3/8", 7/16", దయామీటర్సు
½ గ్రెయిన్ మొదలు 14 గ్రెయినుల బిళ్లలకు.
గవర్నరుగారి పర్జన్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్సు, తాతా వీరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్. డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు గార్లచే కొనియాడబడినది.

ఇది నికిల్‌తో బాగా ఫినిష్‌చేయబడినది షుమారు 30 తులముల బరువు యిత్తడితో చేయబడినది. చాలకాలము పనిచేయు మెషిన్. ఆస్పిరిన్, క్వినైనీ మాదిరి బిళ్లలు కోసిన మందులలో యే రకము పౌడర్, లేక పేస్టునుండియైనను (సిరా, పంచదార, మందులు వగైరా) గంటకు 300 మొదలు 400 వరకు బిళ్లలను చేయును. కేటలాగులేదు.
ఖరీదు రు. 15/- పోస్టేజి రు. 1/-
ఈ నెలాఖరువరకు. తరువాత రు 20/-లు.

THE TABLET MACHINE WORKS,
68, Kayasthan Road, Cawnpore. U. P.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమవ్రణము, దెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము, జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు, వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"బివలైక్ హైరాయిలు" (రిజిస్టర్డు)

వెంట్రుకలు యెంతనెరసినా సరే, అమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా దాన్ని వర్ణనకే వాడుచు విపరీతంగా అమ్మబడినది. రంగుచేయడం మాని వెయ్యండి. నేటినుంచే బివలైక్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- కూడుకిపాలు గంటి పోస్టేజి ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, వైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందరు

వేనకువేలమంది బ్రతికి బైటపడ్డారు!

మీరుమాత్రం యెందుకు కాగూడదు?

దగ్గు, ఉబ్బసము, క్షయ, కీళ్లవాతంతో బాధపడిన వేనకువేలమంది రోగులు మా అద్భుతమైన టానిక్ సకాలములో వాడి మృత్యుముఖమునుండి తప్పించుకొనియున్నారు. కరిం కురంగు లేహం (Black Monkey Extract) పునర్‌యౌవన దాయకమగు గుణములకు ప్రసిద్ధిగాంచిన నల్లకోతియొక్క ముఖ్యగ్రంథులు, ముఖ్యావయవములనుండి శాస్త్రీయముగా దీచూడుచేయబడినది. ఆలస్యము కాకమునుపే, వ్యాధి ముంచుకవచ్చి రోగిని నిరాశస్థితికి తీసికొని పోకమునుపే, యీ టానిక్ వాడి తమ్ము తాము కాపాడుకొనుడు

కే. పి. కునారా కరూర్ ఖరీదు పౌ॥ 1-కి రు5/-లు ప్యాకింగ్ పోస్టేజిచేరు. వి. పి. ఆర్డర్లు వెంటనే గమనింపబడును. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

వైద్యాధారియర్.

Bharatha Vaidya Sala, (Regd.)
CHALAKUDY A. O. & P. O. COCHIN STATE.

'P. S. G.' మోటారులను ఉపయోగించి



ఖర్చు తగ్గింపులు చేసుకొనండి

'P. S. G.' అండ్ సన్సు భర్తస్థాపన ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్,
సేలమేడు : : కోయంబత్తూరు.

కడుపుజబ్బులకు కారణము

జఠరరసము తగినంత లేకపోవుట

ఫలితములు

- అజీర్ణము
- విరేచనబద్ధకము
- అతిసారము
- జఠరసంబంధమైన జబ్బు
- రక్తహీనత మొదలైనవి

వాటికి చికిత్స

బై-గ్లిసరిన్ ఆసిడ్-పెప్సిన్

BI-GLYCERINE-ACID-PEPSIN

జబ్బుపడినతరువాత—
ఒక మోతాదు బై-గ్లిసరిన్ ఆసిడ్-పెప్సిన్ ప్రతి భోజనానంతరము సేవించినచో జీర్ణశక్తి కలుగును.

రుచికరముగా నుండు జఠరరసము

మీ కెమిస్టువద్ద దొరకనిచో వెల తిరువ అడ్రసుకు వ్రాయుడు:

బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ, లిమిటెడ్ :: కలకత్తా.

BI-GLY/R-1 (L. A.)

కాంగ్రెసు మహాసభ

విభిన్న విషయాంగాలపై ముఖర్జీ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 24: హిందూస్థానం అఖండముగనే వాళ్లుండేము. అందులో గాజీలేరు. కాంగ్రెసుతోఉన్న ఖేదాన్లోకి ఇది ప్రధానమైనదని డాక్టరు శ్యామప్రసాద ముఖర్జీ 21-న పత్రికసమావేశంలో చెప్పాడు. రాజాజీ సూచనను గాంధీగారు గట్టివాడు బలపరచినా ఏమీ బాధించలేదు

వివరాలేవో తెలియవు కాని భూలాభాయి దేశాయిగారు కాంగ్రెసు, లీగు ఒప్పందం కోసం యత్నిస్తున్నట్లు వింటున్నాం. ముస్లిముల జనసంఖ్యను మించిన ప్రాతినిధ్యం వారికిచ్చి కాంగ్రెస్ హిందువుల హక్కులను భంగపుచ్చినదని హిందూ ముస్లిం వివాదతెగదు.

మేము న్యాయమార్గం చూపాం సంపూర్ణ స్వరాజ్యమే మాకు కావలసినది. ఎన్నో రాష్ట్రాల్లో రాజ్యాంగం నిలిచిపోయింది. కేంద్రప్రభుత్వం ఎవరికీ ఉత్తరవాది కాదు.

1935 సంవత్సర రాజ్యాంగాసుసారం ఫెడరేషన్ వెంటనే అమలు పరచాలని రాజగోపాలాచారిగారు చెప్పినమాట మంచిదే. అయితేయిదే పరమార్థం కాదు. ఎలాగైనప్పటికీ సంపూర్ణ స్వరాజ్యం సాధించవలసినదేగాని ఇప్పటి ప్రభుత్వం వీలైనంత తొందరలో తొలగిపోవాలి. కొన్నిప్రాంతాల్లో ముస్లీంలీగు రాజ్యం చేయడానికి ఇప్పటి రాజ్యాంగం అనుకూలపడకపోతే. ఇందువల్ల హిందువులు నష్టపడుతున్నారు. జాతీయోద్యమానికి హానికలుగుతూ ఉంది. కనుక సంపూర్ణ స్వరాజ్య ప్రాప్తికి సాధనంగా 1935 రాజ్యాంగప్రభుత్వం ఏర్పడాలి. కొత్తఎన్నికలజరిగి కేంద్రంలోను రాష్ట్రాలలోను కొత్తశాసనసభలు ప్రవర్తించాలని శ్యామప్రసాద ముఖర్జీగారు ఉపన్యసించారు.

హిందూమహాసభ కార్యపద్ధతిని దేశస్థులందరూ తెలిసికొని పూర్తిగా తోడ్పడాలి.

దేశంలోను బయటా భారతదేశం మాట వినబడనిండా చేస్తున్నామన ఉద్యమం ధర్మమైనది కనుక మనం సంఘీభవించి బలిష్ఠంగాఉంటే మనలను ఎవ్వరూ ఆపలేరు.

భారతం స్వతంత్రమై ప్రతిమనిషీ పౌరసత్వపు హక్కులు అనుభవించుకుంటూ ఉంటే మతభేదాలవల్ల ఎట్టి భేదాలకు తావులేకుండా ఉంటుందని హిందూమహాసభ భావిస్తున్నది. మనిషికి ఓటు చొప్పున రాజ్యాంగం ఏర్పడుతుంది.

అందరి మతాలకు, సంస్కారాలకు కాపుదల ఉంటుంది లోకంలోని రాజ్యాంగాలన్నీ పరీక్ష చేయండి. హిందూమహాసభ నిర్ణయించిన రాజ్యాంగం చూడండి లోపమెన్నటానికి ఏమీ కనిపించదు. స్వాతంత్ర్యము, గణతంత్రము ఇవే ఈరాజ్యాంగానికి ఆధారమని శ్యామప్రసాదముఖర్జీగారు చెప్పారు.

హిందూ మహాసభ కార్యసంఘం

న్యూఢిల్లీ, జనవరి 21: అఖిలభారత హిందూ మహాసభ కార్యసంఘం మళ్లీ ఇవాళ సమావేశమైనది.

విదేశాలలో హిందూ వ్యతిరేక ప్రచారం జరుగకుండాను, సర్వత్రా హిందూ మహాసభ తత్త్వం తెలుపడానికీ బ్రిటన్, అమెరికా, రష్యా దేశాలకు రాయబారులు పంప నిశ్చయించిరి.

హిందువుల సంస్థ హిందూ మహాసభనని, ఈ సభవారి అంగీకారం లేకుండా హిందూ-ముస్లిం పరిష్కారం చెల్లదని సంఘంవారు తీర్మానించారు.

హిందువుల హక్కు భుక్తాలను అర్థం చేసి కొందరు ముస్లింలీగు బంతోమ బెట్టి జాగ్రత్తన్నందుకు ఆందోళన పడుతూ ముస్లిములకుగాని, మరే అల్పసంఖ్యాకవారికిగాని జనసంఖ్యకు మించిన ప్రాతినిధ్యం ఇవ్వడానికి హిందువులు అంగీకరించరని తీర్మానించారు.

కేంద్రంలోను రాష్ట్రాలలోను ఉన్న శాసనసభలను రద్దుచేసి కొత్త ఎన్నికలు జరిపి కేంద్రంలోను రాష్ట్రాలలోను బాధ్యతాయుతప్రభుత్వాలు పెట్టవలసిందని స్వతంత్ర హిందూస్థాన్ రాజ్యాంగ నిర్మాణానికి గణపరిషత్తు పెట్టరలెనని తీర్మానించారు.

హిందూ మహాసభ తత్త్వం ప్రచారం చేస్తూ, సభ్యులను హెచ్చుగా చేస్తూ ముఖ్యంగా రైతులను కార్మికులను సభ్యులను చేయవలసినదిగా తీర్మానించారు.

చిమూరు అల్లి ముద్దాయిలను వైస్రాయి రద్దుకరించగోరికి.

హైదరాబాదు సంస్థానం యేసుమతి దినమతి న్యాయాలాలు, ఆహారపదార్థాల వంపిణీ పనిలేదనీ, భారత ప్రభుత్వం విధించవలెనని తీర్మానించిరి.

బళ్లారి బాలికోన్నత పాఠశాల

భవనలోపములు

బళ్లారి, జనవరి 20: బళ్లారి బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిన్న శ్రీమతి మెకినాన్‌గారి అగ్యక్షతన జరిగిన బహిరంగ సమావేశములో, 400 మందికి పైన బాలికలు పాఠశాలలో నుండుటచేత వీరికి చోటుచాలక చాల కష్టములకు లోనగుచున్నారనియూ, ఆరోగ్యము కూడ చెడునవనియూ, కొవున వెంటనే అధికార్లు యీ లోపములు తీర్చవలెననియు తీర్మానము కావింపబడెను. ఈ సందర్భమున ఒక రాయబారవర్గ మేర్పాటయ్యెను.

స్కూలులోపలి పదిరిపిమ్మట ఉపాధ్యాయ ప్రైవింగు కనుకూలముగా ఒక ప్రైవింగు పెట్టనుమ వెంటనే ప్రారంభింపవలెనని మరియొక తీర్మానము జరిగెను. పాఠశాలనుండి పెక్కుమంది బాలికలు తచ్చుచుండుటచేత వీరి కనుకూలమైన వసతి గృహమును ఏర్పాటు చేయవలెనని ఇంకొక తీర్మానమయ్యెను.

శ్రీమతి కె. వెంకమ్మ, సుశీల శ్యామరావుపతిగారు మాట్లాడిరి.

జొన్నల అమ్మకం

జమ్మలమడుగు ప్రజలఅవస్థ

జమ్మలమడుగు, జనవరి 17: ఈ పూటలో వెడిపోయిన తెల్లజొన్నలు రూపాయికి 8½ పడి పంతున అమ్ముచున్నట్లును, దానిని అట్లు అమ్ముట నిలుపదలచేసుకలసినదని కోరుతు కలెక్టరుగారికి మహజరు పంపగా ఆజొన్నలనూ॥కి 5 పర్సెంటు ప్రకారం అమ్మవలసినదిగా కలెక్టరు నుంచి 8 రోజుల క్రితము ఆర్డరు వచ్చినది. అయినను జనులకు తృప్తికరముగాలేదు. మంచి కొన్నలే క్రొత్తి ధాన్యము ఇప్పుడు ఈ పూరి బజారులో 6 పళ్లరంతున దొరకుచున్నది. గ్రామాలలో రైతులవద్ద ఇంకా చౌకగా లభించును. గనుక ఈపుచ్చిన జొన్నలు 5 పళ్లరంతున యిచ్చినప్పటికిని ప్రజలకు లాభం లేదు. బియ్యము కావలెనని డిపోలకు పోయినవారిని ఈ జొన్నలు కొంటే బియ్యము ఇస్తాము లేకున్న లేదని చెప్పుచున్నారు.

బియ్యముతోపాటు గోధుమ రేషనులో చేర్చబడుట

ఏలూరు, జనవరి 17: ఈ వారంనుండి ఏలూరు రేషనింగు ఏరియాలో, ప్రజలకు వారిమొత్తం రేషనులో 1/6 వంతు గోధుమలూ, 5/6 వంతులు మాత్రం బియ్యమూ యివ్వబడునని అధికారులు తెలియపర్చారు. మామూలు ప్రజలు వారి యిష్టమైతే పైప్రకారం గోధుమలు, బియ్యం తీసికోవచ్చు. లేనియెడల 5/6 వంతు బియ్యం మాత్రం తీసికొని సంతృప్తిపడవచ్చు. కాని, హోటల్సు, వసతిగృహములు మన్నసరి మాత్రం గోధుమరేషన్ తీసికొనవలె బియ్యం రేషను తీసికొనరాదని ఆజ్ఞాపింపబడింది బియ్యంకూడా రైలు మీద పరభరా కావలసినజిల్లాలు ప్రాంతాలలో బియ్యముతోపాటు గోధుమ రేషను తీసికొనవలెనని నిర్బంధించడంలో ఏమైనా సబబు ఉండవచ్చును గాని, బియ్యంపుష్కలంగా పండేదేల్లస్ ప్రాంతమైన ఏలూరువంటి ప్రాంతాలలో ఈ విధంగా నిర్బంధించడం ప్రజలలో చాలా అసంతృప్తి కల్గిస్తుంది.

పరచూరు పోలీసు ఉద్యోగుల బర్తరపు

చీరాల, జనవరి 19: పరచూరు పోలీసు స్టేషనులో పనిచేయుచున్న సబ్ ఇన్‌స్పెక్టరు పి. వెంకయ్యగారిని అస్టేషనులోనే పనిచేయుచున్న పోలీసు కాన్‌స్టేబిల్ పేర్కొనాలాను ఉద్యోగములోనుండి భర్తరపుచేయుటకు, గుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటుగారు ఉత్తరువులు పంపినట్లు తెలియుచున్నది.

పూర్వ కథనము

పై ఉద్యోగులు కొన్ని పట్టణంలో పరచూరు గ్రామములగుండా లైసెన్సు లేనిదే పోవుచున్నపను మిమమీద నిలిపి వారిని నిర్బంధించి వారివద్ద లంచములు తీసుకొనిరని పరచూరు కమ్యూనిష్టుపార్టీవారు అధికారులకు లోగా ఫిర్యాదుచేసిరి. అధికారులు కొంత విచారణచేసిన పిదప పై ఉద్యోగులను సస్పెండు లో యుంచి సమగ్ర విచారణగావించిరి. ఆ విచారణ ఫలితముగా పై వుత్తరవులు సాదరు చేసిరని తెలియుచున్నది. సబ్ ఇన్‌స్పెక్టరుగారు పై అధికారులకు అప్పీలు చేసిరనియు విచారణలో యున్నదనియు తెలియుచున్నది. (స్వ. వి)

రెండువందల జరిమానా

గోనూడివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ హెచ్. ఘంతారాజారావుగారు పత్తికొండ గ్రామానికి చెందిన కె. వెంకటరత్నయ్య, డి. వీరరాఘవులుచెట్టి అనువారలకు 16 గజాల గుడ్డను అమ్మకానికి ఉంచిఉండి ఉత్తరువు ప్రకారం అందుపై వేసిఉండవలసిన ధరలను వేయనందున దేశరక్షణ నిబంధనలు కింద చెరొకయొక్క రు 200 లు విధి చారు.

ఉత్తర విశాఖజిల్లాను ఏర్పాటు చేయాలి

పెద్దిలి ప్రజల తీర్మానం

శ్రీకాకుళం, జనవరి 19: పలరాము సూర్యప్రతంతులుగారి యధ్యక్షతన పెద్దిలి ప్రజల సమావేశమై కళాశాలైన విశాఖపట్నంజిల్లాను ప్రజల సౌకర్యం కోసం పరిపాలనా సౌలభ్యంకోసం పార్వతీపురం, శ్రీకాకుళం డివిజన్లు, చీపురుపల్లి తాలూకాలు కలిపి ఉత్తరవిశాఖపట్నం జిల్లాగా ఏర్పాటుచేసి శ్రీకాకుళమును ఈ జిల్లాకు ముఖ్యపట్నంగా చేయవలెనని ఏకగ్రీవంగా తీర్మానం గావించినారు.

మహాదేవపంగారికి పీఠాలు

శ్రీకాకుళం, జనవరి 19: ఉత్తర విశాఖజిల్లా పత్రికా విలేఖరులలో నొకరగు గంటి మహాదేవంగారికి, శ్రీ ఆచార్యులంగా గారివద్ద కార్యదర్శిగా ఉద్యోగార్థమై పోవు సందర్భమున పత్రికా విలేఖరులు సమావేశమై అభ్యర్థించి పీఠాలు చేసినారు.

పీరాలలో పొరలకు గిరాకీ

చీరాల, జనవరి 22: చీరాలలో అన్ని కూరలకూ ధరలు చాలా విపరీతముగా ఉన్నవి. మధ్యతరగతులవారు చాలా ఇబ్బంది పడుతున్నారు. చీరాలలో కూరలధరలు కంట్రోలు చేయడం అవసరం అని చాలామంది తలుస్తున్నారు.

లేడీడాక్టర్‌ను తొలగించరాదని కర్నూలు పౌరుల మహజరు

కర్నూలు, జనవరి 22: కర్నూలు మునిసిపల్ పాశ్చాత్య వైద్యశాలలోనున్న లేడీడాక్టరును తీసివేయవచ్చునని కర్నూలు మునిసిపల్ కమిషనర్‌గారు వైద్యశాఖవారికి సలహాను ఇచ్చియున్నారని కర్నూలు ప్రజలలో పరచిన బయలుదేరినది. ఈ ఆసుపత్రికి రోజుకు 200 మందికిపైగా రోగులు వస్తారు. అందులో సగం స్త్రీలు. కమిషనరుగారి సలహాను పాటి చిన్దనీ, లేడీడాక్టరును మునిసిపల్ ఆసుపత్రిలో భాగంగా వుంచాలిసిందనీ అధికారులకు కర్నూలులోని స్త్రీ పురుషులు ఒక మహజరుద్వారా తెలియపరచుచున్నారు.

జమ్మలమడుగుబోర్డు హైస్కూలు వార్షికోత్సవం

జమ్మలమడుగు బోర్డు ఉన్నతపాఠశాల వార్షికోత్సవము ఆ పాఠశాల ఆవరణయందు కడపజిల్లా విద్యాధికారి జాకీనాహెబ్ యస్. ఎం. ఇస్మాయిల్ సాహెబ్ బహదర్‌గారి అధ్యక్షతన ఈ 19, 20 తేదీల్లో జరిగింది. పూర్వ ప్రస్తుత విద్యార్థులకు ఆట పోటీలు వంటలు, పూర్వ విద్యార్థి సంఘ సమావేశము, శ్రీ పంతంగి రామన్నరావుగారి నామపట అవిష్కరణము, విందు జరిగినవి.

హెచ్చరిక

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 26-2-1945లో కుంభకోణంలో జరగబోవు మహామఖ సందర్భమున ఆర్యవైశ్యులకు అన్నదానం జరుపుటకు కమిటీ యేర్పడివున్నది. గనుక వసూలు నిమిత్తం యితర వూళ్లకు పోవుటకు కమిటీవారు ఎవరిని యేజంట్లుగా నియమించలేదు.

కుంభకోణం, 22-1-45. } టి. వి. సీతారాం, కార్యదర్శి.
అఖిలభారత వైశ్య (1945) మహామఖ సమారాధన కమిటి.

ప్రకటన

మదరాసుజిల్లా మునిసిపాలిటీల చట్టముయొక్క 78-వ సెక్షను ననుసరించి ఇందుమూలముగా ఎల్లరకు తెలియచేయునదేమనగా యీ మునిసిపాలిటీలోని యిండ్లు కాపీదిలముల సాలుపరి విలువమీద నూటికి రు 0-8-0 కొప్పున లైటింగు పన్నును మునిసిపాలిటీల చట్టము 81 (c) సెక్షను క్రింద ది 1-4-45 తేదీ నుంచి విధించుటకు మునిసిపల్ కౌన్సిలువారు 11-1-45 తేదీ 43వ నెంబరు తీర్మానములో సూచించియున్నారు.

యిందుపై ఆక్షేపణలు ఏమైనా యున్నయెడల ఒకనెలరోజులలో దాఖలుచేసుకొనవచ్చును సదరు ఆక్షేపణలు క్రమముగా విచారింపబడును.

పాలకొల్లు, 19-1-45. } ఎస్. రామమూర్తి, కమీషనరు.
పాలకొల్లు మునిసిపాలిటీ.

ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు):



దానంతట అదేతరచుకే ఆటు మార్చు పేల్చును. పీడుబొంగలదు. జంతువులకు వీటి వల్ల దెబ్బతింటి మిమ్మలను కాపాడుకొనవచ్చును. లైసెన్సు అవసరంలేదు. వెల 2 చెక్కెలగుండ్లతో రు 6 లు. పేలుగుండు రు 8/- స్పెషల్ రు. 12/- పోస్టేజి రు 1/4/-. 1 పొట్టి రిమోటు తపంచకు జాబులు యింగ్లీషులోవ్రాయుడు.

CALCUTTA WATCH CO. (Sec 396)
Post Box No. 12203, Calcutta.

నోటీసు

బెజవాడ 2-వ అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. 740/44

వాది:- కె. యస్. ప్రకాశరావు,
ప్రతివాదులు:- పుల్లకండెం జానకిరామయ్యగార్లు వగైరా N. S. R

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1-వ ప్రతివాది అయిన పుల్లకండెం జానకి రామయ్యయు మంచి పేరిటి కోటయ్య పేర రు 2000 లకు నెల 1-కి 100కి 0-8-0 చొ॥న ది 8-11-38వ వ్రాయించి యిచ్చిన ప్రాంసరీనోటును వాది ది 10-10-41 ట్రాన్సఫరు పొంది జావాత్రయగా 1-వ ప్రతివాదికి ప్రకటన మూలముగా తెలియపర్చుటకు ది 29-1-45 కి వాయిదా వేయబడినది. సదరు తేదీన 1-వ ప్రతివాది ఆక్షేపణలు చెప్పకోనియడల పరోక్షముగా తీర్మానించబడును.

పోలవరపు రామచంద్రరావు,
బి. ఎ. బి. యల్., వాదితరపు వకీలు

ప్రకటన

నేను తెలియచేయునది ఏమనగా నందినపుంబలి వెంకయ్యగారి కుమార్తె సత్యనారాయణగారికి నేను వ్రాసి ఇచ్చిన ప్రాంశరీ నోట్లు బౌకీ రధూరమీ రు 200 లు రెండు వందల రూపాయిలు వరకున్నూ కరుటూ పెద్ద సుబ్బారావుగారి రు 60 లు అరవై రూపాయిలు ప్రాంశరీ నోటు బాకీయున్నూ ఇవ్వవలసి యున్నాను. నాకు లోపులవల్ల రావలసిన బాకీలు సుమారు రు 600లు ఆరు వందల రూపాయిలు వరకు యున్నవి. ఇవి కంటె నేను ఇవ్వవద్గ బాకీలు లేవు. నా విరోధస్తులు నాచేతి బలంతముగా లోనారాకులు చేసి నాకురావ్గ బాకీలు తీసుకోయినట్లున్నూ నేను ఇతికంటె ప్రజలకు బాకీలు వున్నట్లున్నూ కోర్టులో నా తాలూకు వ్యాజ్యములు నేను బుద్ధిపూర్వకముగా పదలుకున్నట్లున్నూ నాచేతి బలవంతముగా సంతకములు చేయించుకొను దుర్బుద్ధితో వున్నారు. గనుక శ్రీ గవర్నమెంటు వారి ఆఫీసరులు ఎదుట పబ్లికు ఆఫీసులలో నేనుచేసిన సంతకములే నెల్లవలసియుండును మిగతా ఏ బాహుకు సంతకములు సన్నుబాధించునని ఇందు మూలముగా తెలియచేయుచైనది.

అనుములుపూడి వెంకట రామాంజాచార్యులు,
సా॥ దుద్దుకూరు, వేగేశ్వరపురం పోస్టు,
కొవ్వూరు తాలూకా, 18-1-1945.

ప్రకటన

ఇందువల్ల తెలియచేయునదేమనగా గోరింట్ల వెంకటమ్మఅనే నంకట్రామయ్య కృష్ణాజిల్లా నందిగామ తాలూకా జగ్గయ్యపేట నరసింహరావుపాలెం గ్రామములలో ఆమెకు గల యు. డి. 94. భూములను నాకు రు. 400/-లు రూపాయిలకు విక్రయించుటకు అంగీకరించి 25 రూపాయిలు బయానా పుచ్చుకుని నా పేర క్రయ కరారు వ్రాయించి యిచ్చి భూములు నాకు స్వాధీనపరచియుండి సదరు భూములకు నావల్ల మిగతా క్రయధనం పుచ్చుకొని దస్తావేజు వ్రాయించి యివ్వవలసినదిగా కోరబడినను కొందరి ప్రోత్సాహముతో అలా చేయక ఇతరులకు విక్రయించు తలంపుతో నున్నటుల తెలియచున్నది. ఆమె అలాచేయు నెపాన కొనువారు వ్యయ ప్రయాసలకులోనై నష్టపడగలరని ఇందుమూలముగా ప్రకటన చేయుచున్నాను.

గోరింట్ల వెంకట సత్యనారాయణావధాని, జుజ్జూరు.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఈ రైల్వే నార్తుయిస్టుఫైనుమీద, బెజవాడ-మచిలీపట్నం, గుడివాడ-భీమవరం, నిడదవోలు-నరసాపూరు బ్రాంచిలతోసహా, బెజవాడనుండి తాడేపల్లిగూడెం వరకుగల లైను మెయింటెనెన్సుకు చీఫ్ యింజనీర్‌గారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండర్లు నిర్ణీతఫారములో పంపవలెను. సదరు ఫారములు ఫారము 1-కి రు. 10/-లు వంతున మదరాసు, పార్కుటౌన్, చీఫ్ యింజనీర్‌గారి ఆఫీసులో చెల్లించి, తీసికొనవచ్చును. ఈ సొమ్ము వాపసు యివ్వబడదు. టెండరు వారి ఆఫీసుకు 1-3-1945 మ॥ 12 గం॥ లు మించకుండా అందునట్లు పంపుకొనవలెను. నిర్ణీత ఫారములో లేని యే టెండరుగూడ విచారింపబడదు.

బహుమతి రు. 1,000

నిలిచిన ఋతుస్రావము

"మెనో బ్రైడ్ పిల్సు" అనేకరోగులుగా నిలిచివోయిన ఋతుస్రావమును ఒకేదినములో రక్షించగలదు. వెల రు 5/8
"మెన్సో బ్రైడ్ పౌడర్" ఋతుస్రావమును పెంచనికేకూర్చు గుళికలది. వెల రు. 12/4/- గ్యారంటీ.
"గర్భనిరోధమునకు సంపా" 5 సం॥ తాళ్కాలికి గర్భనిరోధమునకు గ్యారంటీ. వెల రు 5/4 నిరంతర గర్భనిరోధమునకు రు 10/4/- పిటివలన గుణములేదని నిరూపించువారికి రూ. 1,000 బహుమతి. 3 (2-30)

KAVIRAJ L. SINGHA (A.P.M.)
GAWALMANDI, LAHORE.



చాకలివానిచే చింపబడ్డది!

—ఇంకొకటి కొంటే ఎంత అవుతుందో చూడండి

బట్టలకు యిప్పుడున్నధరంతో చాకలివాడు తూట్లుపడేటట్లు ఛాదటం చూస్తే, డబ్బు అనవసరంగా పాడుచేయటమే. బట్టలు చాలకాలము మన్నునట్లు చూడవలెను. వాటినిగూర్చి తగు జాగ్రత్త తీసుకోవలెను. చాకలివాడు మోటుగా బండకేసి బాదటం యింకా అవసరంలేదు. బట్టలు ఎంత మురికిగానైనా వుండనీ, సన్‌లైటు సబ్బుతో మురికిని బహుసులువుగా పోగొట్టవచ్చును. సన్‌లైటు సబ్బుయొక్క స్వతసిద్ధమైన నురుగు సంగతి మీకు బహుశా తెలిసే వుంటుందిగా! మంచి బలముగల చాకలివాడు కఱ్ఱతోగానీ రాతిమీదవేసిగాని బాదటం, వీటి అన్నిటికంటె సన్‌లైటు సబ్బుయొక్క మృదువైన నురుగులో యెక్కువగా మురికిని పోగొట్టే గుణమున్నది. ఈ క్రింద సుదహరించిన సన్‌లైటు "సబ్బు-రక్షణ" అను మార్గమును తెలిసికొని, వెంటనే మీ యింట్లో అమలులో పెట్టండి.

మీ పనివాడికి సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధము నేర్పండి



1. గుడ్డలను బాగా తడపండి.
2. తరువాత సబ్బు బట్టకు పట్టించండి. మరీమరికిగా వున్నచోట సన్‌లైటు బాగా పట్టించవలెను.
3. సబ్బు బట్టలకు బాగా అంటనివ్వండి. రాతికేసిగాని కఱ్ఱతోగాని బాదవద్దు. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన నురుగు మురికినంతటిని వస్త్రమునుండి వదల్చును.
4. మురికి అంతయు పోయేటట్లు బట్టలను బాగావుసుచుండి, బాగా మురికిగావున్న బట్టకు ఇంకొకసారి సబ్బుపట్టించుట అవసరము.

సన్‌లైటు సబ్బు బట్టలను కాపాడును

LEVER BROTHERS (INDIA) LIMITED



టీ వేళ—
హిమాలయ ప్రాంత్యములో

ఉత్తర హిందూస్థానమునకు గోడవలెనున్న హిమాలయపర్వతలోయలలో కఠినమైన రోడ్లు నిర్మింపబడినవి. ఇచట నివసించు జనులు శ్రేష్ఠమైన ఉన్ని, పండ్లు, టీటిని సమీప దేశములకు తమ కంచరగాడిదలమీద తీసుకొని పోవు కూలిపని చేసి జీవింతురు.

వేసవిలో ఈ ప్రదేశములలో ప్రయాణముచేయు యాత్రికుల గొంతు దాహముచే ఎండిపోవును. చలికాలములో గడగడ వణుకుదురు కాబట్టి ఇచట అందరూ వేడి తేనీటిని త్రాగుదురు. అందువల్ల మార్గాయాసము తగ్గి గమ్యస్థానము చేరిన తర్వాత కూడా ఉత్సాహములో నుంటారు.

ఈ పర్వత ప్రాంతాలలో నున్నవారు పాలు పంచదార కలిపి తయారుగానున్న తేనీటిని త్రాగుదురు. హిమాలయపు పూర్వప్రదేశములలోనివారు తేనీటిని త్రాగుగిన్నెలు కష్టపెట్టి చేయబడి పొడుగాటి గొంతు గలిగి వెండితేకు అమర్చబడి యుండును. అయితే ఇతర ప్రాంతములలో ఇత్తడి లేక వైనాగిన్నెల నుపయోగింతురు.

సమీప దేశములందువలె హిమాలయ ప్రాంత్యములందెల్ల చోట్ల తాజా బ్రూక్‌బ్రాండ్ టీ లభించును.

బ్రూక్ బాండ్

"రెండాకులు, ఒకచిగురు."

బట్టలుతుకుట సులభపర్చడమైనది

స్వస్తిక్ 777 గుడ్డలసబ్బుతో బట్టలు తెల్లగా వుతుకుట సులభం, శీఘ్రము. పొదుపుకడ్డీలుగాను, క్యూబులుగాను, ట్విన్సుగాను ప్రతిచోట దొరకును.



స్వస్తిక్ 777 వాషింగు సోపు

సేల్సుడిపో: 158, బి. బ్రాడ్వే, జి. టి. మదరాసు.

సురజేముల్ వజ్రములు

313, ఎస్ప్లనేడ్, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, G. T., Madras.

సికింద్రాబాద్
ఆంధ్ర సారస్వతసభ

'స్వభాషలో విద్య గరపాలి'
(స్వకీయవిలేఖరి)

సికింద్రాబాదు, జనవరి 22: స్థానిక ఆంధ్రసారస్వత సభవారి ఆధ్వర్యాన నిన్న సాయంత్రం సారస్వతోత్సవాలు ప్రారంభమైనాయి. శ్రీ రుమాల్లి బుచ్చిపీరయ్యగారు అధ్యక్షత వహించారు. పాపన్నపేట సంస్థానాధీశులు రాజా రామచంద్రారెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు.

స్వాగతోపన్యాసం

శ్రీ శిర్నాం సత్యనారాయణ సభ్యులు సభ్యులకు స్వాగతమిస్తూ ఇట్లా అన్నారు: ఈ కాలంలో పరభాషావ్యామోహం బలమై, మాతృభాషా నిరసనం అధికమైంది. కన్నబిడ్డలచే 'అమ్మా' 'నాన్నా' అని పిలిపించుకోవడం కంటే 'డాడీ' 'మమ్మీ' అని పిలిపించుకోవడం గౌరవమని అనుకుంటున్నారు. స్వభాషలో ఉపన్యాసం ఇవ్వవలసిందని పిలిస్తే 'నేను తెలుగులో మాటాడలేను, నాకు రాదు' అని బుజ్జగిస్తాడా, పైగా ఏదో ఘనకార్యం చేసినట్టు తలుస్తున్నారు. ఇది ఎంత శోచనీయస్థితో గమనించండి.

ఈ దుస్థితి మారాలి. మన సంతానాన్ని మాతృభాషాభిరుచిని కలిగించాలి. ఇందుకు మార్గాలు వెతకాలి. అందుకే ఇటువంటి ఉత్సవాలు జరపడం. ఈ ఉత్సవాలలో ఈ ఆశయాల పరిపూర్తి కొరకు కార్యక్రమాలను ఏర్పరచాలి. ఈ దిశకు చనుదెంచినవారందరిపై ఈ బాధ్యత ఉన్నదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షోపన్యాసం

తర్వాత, అధ్యక్షులు శ్రీ రుమాల్ల బుచ్చిపీరయ్యగారు ఇట్లా ఉపన్యసించారు: ప్రాచీనకాలంనుండీ సుప్రసిద్ధ చరిత్రకల వారాంధ్రులు. రాజ్యపాలనంచేసి ప్రసిద్ధి నందిన చోళ, చేర, పాండ్య, పల్లవ, క్షుద్రప, రాష్ట్రకూట, శక ఇత్యాది ప్రాచీన జాతులలో నాటికీ నేటికీ సుస్థిరంగా నిలిచి ఉన్నది ఆంధ్ర జాతి ఒక్కటే.

కవితలో, శిల్పంలో, చిత్రలేఖనంలో, సంగీతంలో ఆంధ్రులాకట్టుకు అందవేసిన హస్తాలుగా వరలినారు. ఈనాడు కవితా కన్యక దారితెలియక కొట్టు మిట్టాడుతున్నది. శిల్పం విస్మృతి గతానానపడింది. చిత్రలేఖనం చేతికిరాకుండా పోయింది. సంగీతం పరుల ఘనుల ప్రతుకు జెళ్ళబోసోంది. ఈ అన్నిరంగాలలోనూ పునరుద్ధరణ, పునర్నిర్మాణం జరగవలసివుంది. దీనికి అందరూ కలిసి కట్టుగా, పనిచేయాలని ప్రార్థన. ఆంధ్రాభ్యుదయం వాంఛించే ప్రతి ఆంధ్రుని పైనా ఈ బాధ్యత ఉన్నది. ఈ అభ్యుదయానికి గ్రంథాలయాలూ, పత్రికలూ బహుళంగా తోడ్పడతాయి. వీటిని అధికంగా స్థాపించి అభ్యుదయానికి తోడ్పడవలసిన బాధ్యత మనపై ఉంది.

ఈ కాలపు విద్యాభ్యాసం విషయమై రెండుముక్కలు చెపుతాను. మన దేశంలో అక్షరాస్యుల సంఖ్య అత్యల్పం. తగినన్ని అవకాశాలు లేకపోవడమే ఇందుకు కారణం. ఇప్పుడున్న అవకాశాలు కూడా చాలా పరిమితం. ముఖ్యంగా ఈ పట్నంలో పంగతి చూడండి. పిల్లలకు పాఠశాలలలో ప్రవేశమే దొరకడంలేదు. ఈ విషయంలో ప్రభుత్వంపై బ్రహ్మాండమైన బాధ్యత ఉంది. స్త్రీ విద్యకు కూడా తగు అవకాశాలు కల్పించవలసివుంది. ఈ గడ్డిలో ఆంధ్రులకు స్వభాషలో విద్య అభ్యసించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రభుత్వంవారు ఈ విషయంలో శ్రద్ధపూని ఉదారంగా ప్రవర్తించవలసివుంది.

చీరాల పత్రికారచయితల సంఘం
వారి తీర్మానాలు

చీరాలలో యీ నెల 21 సాయంత్రం శ్రీ రావుల దేవేంద్రనాథంపంతులు గారి అధ్యక్షతను చీరాల పత్రికా రచయితల సంఘసాధారణ సమావేశం జరిగింది. ఈ కింది తీర్మానాలు చేయడం అయింది. ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితలసంఘంవారు తలపెట్టిన దేశోద్ధారక స్కాలర్‌షిప్ నిధికి విరివిగా విరాళాలు ఇవ్వమని ఆంధ్రరచయితలను, దాతలను కోరుచూ, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పత్రికా రచనకు తర్ఫీదు ఇప్పించాలని విశ్వవిద్యాలయాధికారులను కోరుతూ దేశోద్ధారకుల చిత్రపటమును మన సంఘ కార్యాలయములో ఆవిష్కరించుటకును, పత్రికా విలేఖరులకు సంతృప్తికరమగు నిర్ణీతమానభృతి, ఇతర సదుపాయములు ఏర్పాటుచేయుటకును, ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల సంఘంవారు సూచించిన తీర్మానములను ఆమోదింపుటకును, కోరుతూ తీర్మానించారు.

కొత్త బిచ్చం

చీరాల పేరాల చుట్టుపట్లలో అందరికీ కొత్త బిచ్చమే దొరకుతుంది. దీనివల్ల చాలామంది ఆరోగ్యం చెడుతూన్నదని తెలుస్తున్నది.

చిత్తూరుకు 150 టన్నుల ఎరువు సప్లయి

వ్యవసాయశాఖవారి కృషి

చిత్తూరు, జనవరి 18: ఈ జిల్లాలో రైతులకు విత్తనాలకోసమూ, రుసుంల మీద లైన యితర పరికరములకోసమూ ఈ సంవత్సరము ప్రభుత్వమువారు వడ్డీలేకుండా 5,18,500 రూపాయలను అప్పుగా ఇచ్చినారు.

సల్ఫేట్ ఆఫ్ అమ్మోనియా 150 టన్నులున్నూ, వేరుసెనగపిండి 750 టన్నులున్నూ రైతులకు తక్కువ ధరలకు వ్యవసాయశాఖవారు అమ్మినారు.

ఈ చిత్తూరుజిల్లాలో పండించడానికి అనువుఅయిన మేలురకము వరి విత్తనాలను 600 యకరాలకు సరిపోయేవాటిని రైతులకు వ్యవసాయశాఖవారు ఇచ్చినారు. ఈ విత్తనాలు పయిరు బాగా అయినందువల్ల రైతుల దగ్గిరనుంచి 6000 మూటలు (బస్తాలు) విత్తనాలకోసము ప్రభుత్వమువారు కొన్నారు. వచ్చే సంవత్సరానికి 19,800 ఎకరాల భూమికి ఈమంచి విత్తనాలను సరఫరాచేయవచ్చునని వ్యవసాయశాఖవారి అభిప్రాయము. ఈ మేలురకము విత్తనాలు వేయడమువల్ల పరిపాటి 100 కి 7 పళ్ళులు యెక్కువయినట్లు తెలుస్తూవుంది.

చల్లపల్లి ఎస్టేటు
సముదాయభూముల విక్రయం

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమువారు ఈ విధముగా తెలియజేస్తున్నారు:

దివితాలూకా చల్లపలి జమీందారీలో జమీందారుగారు ప్రజలకోసము ఏర్పడ్డ సాముదాయిక భూములను (అనగా పోరంబోకులు - డొంకలు - చెరువుల పడక భూములు మొదలయినవి -) విక్రయిస్తున్నట్లుగా రైతులు తెలియజేస్తే రైతుసంఘమువారు విచారించినారు. విశాలమయిన డొంకలు తగ్గి చాలా మిగిలిన భూములనూ మరమ్మతులు చేయవలసిన చెరువుల భూములనూ విక్రయిస్తున్నట్లు తెలిసింది.

ఈ సాముదాయిక భూములు అమ్మడముకానీ కొనడముకాని తగనిపని. అని నిరుపయోగమయినప్పుడు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని ప్రభుత్వమువారి అనుమతితో అమ్మవచ్చును. అప్పుడు కొనుక్కొనేవారు కొనుక్కోవచ్చును. జనాభా పెరుగుతూ ఉండి కొని భూమిమాత్రము పెరగడము లేదు. దూరదృష్టితో పూర్వులు ప్రజోపయోగార్థము విశాలమయిన డొంకలూ పశువుల ఉపయోగముకోసము పోరంబోకులూ చెరువుపడకలూ ఏర్పరిచినారు. అటువంటివాటిని తమకు హక్కులేనిదే తమ స్వార్థముకోసం అమ్మినప్పటికిన్నీ ముందుతమకు కష్టము అవుతుంది. కాబట్టి రైతులు ఆ భూములు కొనకుండా ఉండవలెను. రైతులు తమ సమష్టి హక్కును పోగొట్టుకోకుండా ఉండడానికి ఆభూములను జమీందారుగారు స్వాధీనము చేసుకోకుండా చూడవలెను.

దోమలబాధ, దుమ్ముబాధ

జమ్ములమడుగులో దోమల బాధ మిక్కుటముగ నున్నది. ఈ పూలో డ్రయినేజి లేనందునను, ప్రతి ఇటిమురికి నీరు ఇంటిలో వుండు మురికి గుంటలోనే నిలవవుండుటవలనను దోమల బాధ ఇంత ఎక్కువ అయినదని తెలియుచున్నది. గనుక పంచాయితీ బోర్డుకు శక్తి లేకున్న, గవర్నమెంటే స్పెషలు గ్రాంటు ఇస్తూ డ్రయినేజి వసతి కలిగించి దోమలబాధ తొలగించి, ప్రజల ఆరోగ్యమును కాపాడవలసియున్నది.

పంచాయితీ బోర్డు ప్రదేశములోని రోడ్లు రిపేరి అయి చాల సంవత్సరములు అయినందున, రోడ్లపై దుమ్ము ఎక్కువగ చేరి బండ్లు, మోటార్లు పోవునపుడు పైకి లేచి గాలిలో చేరుచున్నది. ఈ దుమ్ము గాలి పీల్చినదానికి కాబోలు అనేకులకు దగ్గు ఉబ్బసము వస్తున్నది. (బ. వి.)

కసుపద్రు

జనవరి 16: నర్సరావుపేట తాలూకా కసుపద్రులోని "త్రిగాంధీ సారస్వతనిలయ" సప్తమ వార్షికోత్సవము నిన్నటిరోజు శ్రీయుత కాసు బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. వ్యవసాయశాఖవారు సారస్వతనిలయములో చక్కని ప్రదర్శన ఏర్పాటుచేసి గ్రామరైతులకు అనేక విషయములలో సలహాలనిచ్చిరి

ఈ నిలయమునకు పాత గుంటూరు వాస్తవ్యులు శ్రీ దేశిరాజు సాంబసదాశివ వరప్రసాదరావుగారు భవనము కట్టించెదని వాగ్దానము చేశారు.

కోనూరు

జనవరి 17: శ్రీ భారతీ గ్రంథాలయ భవనము ఈగ్రామ బాలబాలికలు శ్రీ గోగినేని వెంకట్రామయ్యగారి అధ్యక్షతన క్రిందపడూపేశమై 'బాలమిత్ర' సంఘముగా ఏర్పడిరి. తాడేపల్లి సూర్యనారాయణశర్మ, పొప్పన వెంకటేశ్వరరావుగారలు కార్యదర్శులు.

శ్రీశైల మహాక్షేత్రం
శివరాత్రి మహోత్సవం

మైసూరు మహారాజగారు 6-1-45 తేదిన పెద్దచెరువుకుండి శ్రీశైలమునకు పాదచారియై వెళ్లి శ్రీ మల్లికార్జునస్వామివారిని దర్శించిరి. శివరాత్రి వుత్సవమునకు శానిటరీ యేర్పాట్లు చేయబడుచున్నవి. నీటి వసతి సమృద్ధిగ నున్నది. ఆహారపదార్థముల నమ్మకానికు సహకారసంఘమువారు దుకాణముల నంచెదరు. యాత్రికుల సౌకర్యార్థమై షెడ్లు నిర్మింపబడుచున్నవి. యాత్రకు రాదలచిన భక్తులు ముందుగ తెలుప ప్రార్థనలు.

పాణ్యం రామయ్య,
శ్రీశైల పరిపాలన సంఘాధ్యక్షుడు,
కోయిలకుంట్ల.

మిత్ర & కంపెనీ లిమిటెడ్
అమృతసర్ (పంజాబ్)

శుద్ధమైనకస్తూరి, కుంకుమపూవు, ముత్యాలు, పచ్చకర్పూరము, శిలాజిత్, యింగువ ఇతర దేశీయదినుసుల డీలర్లు.

వివరములకు వ్రాయుడు:—
MITTRA & Co, Ltd.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.
శీకాయ సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రేయిన్ షాపులకు 1945 ఫిబ్రవరి మొదలు ఏప్రిల్ వరకు మూడుమాసములు శీకాయ సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

కావలసిన మొత్తము శీకాయ 45,000 వీశలు అనగా

30,000 వీశలు రాయపురం స్టాకుడిపోకు
7,500 ,, బల్లార్షా ,,
7,500 ,, బెజవాడ ,,

పైన తెలిపిన మూడు నెలలకు మాసము 1-కి రాయపురమునకు 10,000 వీశలు, బల్లార్షాకి 2,500 వీశలు, బెజవాడ స్టాకుడిపోకు 2,500 వీశలు చొప్పున సమానముగా సప్లయి చేయవలెను.

రాయపురం, బల్లార్షా, బెజవాడ స్టాకుడిపోలకు ఉచితముగా డెలివరీచేయునట్లుగా 1 వీశ లేదా 3½ పౌండ్ల యూనిటుగ, అమ్మకముపన్ను, గోనెలఖరీదు చేర్చి, నికరధర మూడు నెలలకు ఒకేమాదిరి వుండవలెను.

సప్లయి చేయదలచిన శీకాయ మచ్చు 6 పౌండ్లకు తక్కువకాకుండ టెండరు మూగింపు తేదీకి ముందుగా దిగువ సంతకము చేసినవారికి చేరులాగున పంపవలెను.

టెండర్లు 30-1-1945 మధ్య 12 గంటలు మూసివేయబడును.

ధరావతుక్రింద రు 250/- లు మద్రాసు, పార్కుటౌను, ఎం. అండ్ ఎస్ ఎం. రైల్వే పేమాస్టర్ అండ్ క్యాషియర్‌వద్ద చెల్లించి వారి ఆఫీసు రశీదును ప్రతి టెండరుతోను జతపరిచి పంపవలెను. ఈ సొమ్ము తిరిగి వాపసు చేయబడును.

టెండర్లు 31-1-45 తేరవబడును గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టును సక్రమముగా నెరవేర్చుటకుగాను లోగడ చెల్లించిన ధరావతుసొమ్ముతోపాటు రు 1000/-లు నగదు సెక్యూరిటీ కట్టవలెను. దీనికి వడ్డీలేదు.

తక్కువ టెండరుగానుగాని, మరియే టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యత దిగువ సంతకముచేసినవారికి లేదు. అవసరమయినచో కంట్రాక్టులో కొంతభాగమే యిచ్చుటకు రైల్వేవారికి అధికారము కలదు.

Park Town, Madras 22-1-45 } Food Controller, M. & S. M. Railway.

సౌందర్యము యొక్క రెండు తరాలు

వారిద్దరికి 20 సంవత్సరములు లేదా: గాని, ఆ తల్లియొక్క సౌందర్యము, పదహారు సంవత్సరముల వయస్సుగల కుమార్తెకువలె వున్నది. తల్లి తన చిన్నతనమునుంచి—తన తల్లియొక్క సలహాను పొంది—చర్మ సౌందర్యమును, పియర్సు సబ్బుతోను నిర్మలమైన నీటితోను కాపాడుకొనుచున్నది. ఈ రోజున సౌందర్యవతియగు తన కుమార్తె ఇదే చేస్తోంది. గాన ఆమె శరీర కాంతి, తన తల్లి శరీర కాంతివలె వుండును.

ఇండియాలో సలలై సంవత్సరములనుంచి అందమైన స్త్రీలు ప్రత్యేకముగా పియర్సునే వాడుచున్నారు. దీని పరిమళము, మృదువైన నురుగు దీనికి సబ్బులలో ప్రాముఖ్యత నిచ్చినవి.

పియర్సు సబ్బు

శాశ్వతముగా సౌందర్యమును కాపాడుటకు

TG. 38-172 TL. A & F PEARS, ISLEWORTH, ENGLAND

మదరాసు కార్పొరేషను
నోటీసు

దిగువ సామానులను 1-4-1945 మొదలు ఒకసంవత్సరము సరఫరాచేయుటకు దిగువ తెలిపిన తేదీలలో మధ్య 3 గంటలవరకు, మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారిచే టెండర్లు తీసికొనబడును.

ప్రతి అయిటమునకు యెదురుగా తెలిపిన ధరావతు మొత్తమును కార్పొరేషను ట్రెజరీలో చెల్లించి పదరు చలానా రశీదును టెండరుతో జతపరిచి పంపవలెను. టెండర్లు తెరచుకాలమున నగదుగాని, చెక్కులుగాని అంగీకరింపబడవు.

ప్రతి అయిటమునకు యెదుట తెలిపిన మొత్తమును చెల్లించి టెండరు, కంట్రాక్టు అచ్చుఫారములు యింజనీర్‌గారినుండి తీసికొనవచ్చును.

అంగీకరింపబడిన టెండరుదారు నిర్ణీతమొత్తమును సెక్యూరిటీగా డిపాజిటుచేసి, కంట్రాక్టు నిర్వహించుటకు తన స్వంత ఖర్చుమీద ఒక అగ్రిమెంటు వ్రాసియివ్వవలెను. ఏటెండరునుగాని లేదా అన్ని టెండరులనుగాని నిరాకరించుటకు కమీషనరుగారికి హక్కు గలదు. ఎవరైన తన టెండరును వుపసంహరించుకొనినగాని, సెక్యూరిటీ చెల్లించి అగ్రిమెంటు వ్రాసియివ్వకపోయినగాని అతడు తన ధరావతుమొత్తమును కోలుపోవలసి వచ్చును.

	ఒక్కొక టెండరు ఫారము ఖరీదు	ధరావతు మొత్తము	టెండరు తేదీ
1. బొగ్గు.	రు. 5/-	రు. 250/-	6-2-1945
2. కిరోసిన్ నూనె, పెట్రోల్, లూబ్రికేటింగునూనెలు, గ్రీసు.	టెండరుఫారం లేదు. టెండరుకాగితపు జాబు	,, 200/-	6-2-1945
3. లిక్విడ్ ఫ్యూయలు.	టెండరుగా	,, 200/-	6-2-1945
4. పల్లావరంలో రాళ్ళను వసుల గొట్టుటకు ప్రేలుడుమందులు.	పరిగణింపబడును.	,, 300/-	7-2-1945
5. బొంతరాయి, కంకర.	రు. 5/-	,, 300/-	7-2-1945
6. పల్లావరంనుండి రాయిరోలుట.	,, 5/-	,, 500/-	7-2-1945

ఇంకను యేవైనా వివరములను తెలిసికొనగోరువారు మద్రాసు కార్పొరేషన్ యింజనీరుగారినుండి తెలిసికొనవచ్చును.

రిపన్ బిల్డింగ్సు, 22-1-1945. } జె. పి. ఎల్. మెనాయ్, కమీషనరు.

వాగార్డు యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,
మధురాసు.

1944 సం॥ర అంతములో కంపెనీవారు సంపాదించిన

క్రొత్త వ్యాపారము

రు 30,00,000 లు మించినది

హెచ్. డి. రాజా,
జనరల్ మేనేజరు.

VN/3